LN MEDIA PUBLICATION PVT LTD

మన మీ వార్త MV NEWS

@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

మంగళవారం
22 సెప్టెంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :81
పేజీలు : 12 వెల : 5/-



వార్త

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు

91-8522888459 9515342857



PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE |




## యూపీఐ ఛార్జీలు వద్దు

- కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి
- యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు
- అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన
- 0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక
- ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి
- ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్

2

## రామ మందిరంలో భారీ కుంభకోణం

- 105 సార్లు విరాళాల చోరీ
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్
- సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలుకు ఏర్పాట్లు
- ట్రస్టు ఉన్నత పదవుల నుంచి చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తొలగింపు

2



## పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

- అక్టోబర్ 20 నుంచి భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు
- గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్
- దసరా పండగ నుంచి అమల్లోకి భారత్-కివీస్ ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుందని వెల్లడి
- ఈ డీల్ ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యంలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం

2





## రాజకీయ జోక్యం.. పైరవీలకు తావులేదు

- ఇప్పటికే నిర్మాణం ప్రారంభిస్తే నిధుల మంజూరుకు ఆదేశం
- ఎల్3 కేటగిరీ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఎల్3లో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే ప్రత్యేక అనుమతి
- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన

హైదరాబాద్

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో - మిగతా 11లో

# సీఎం రేవంత్ రెడ్డి ఆఖరి అస్త్రం

- గులాబీ బాస్ కొత్తవ్యూహం ఏమిటి?
- ఎలాగైనా కేసీఆర్ నోరు తెరిపించాలి.. ఆయనతో వివరణ ఇప్పించాలనేదే రేవంత్ టార్గెట్
- అందుకోసం ఏ అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదంటున్నారు
- ఆ మాట కొస్తే కొత్త కొత్త పొలిటికల్ వెపన్స్‌ను బయటికి తీస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు
- ఇప్పుడు ఆయన ఫాంహౌస్ ల్యాండ్స్‌లో దళితుల భూమి ఉందంటూ ఏకంగా విచారణకు ఆదేశించారు
- కాంగ్రెస్ ఎంపీలు కేసీఆర్ ఫాంహౌస్ పరిశీలనకు వెళ్లడం మరో రాజకీయ ఎత్తుగడ అన్న టాక్ నడుస్తోంది.
- ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఇంకోవైపు విద్యుత్ కొనుగోళ్లపై విచారణ.. మరోవైపు కాళేశ్వరం దర్యాప్తు..



హైదరాబాద్

కేసీఆర్ సభకు వస్తారు. కానీ సీఎంగానే అసెంబ్లీలో అడుగు పెడుతారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పిన మాట ఇది. చిల్లర మాటలు మాట్లాడే వారి ముందుకొచ్చి తాను సభలో పాల్గొనాలా.? అంటూ గులాబీ బాస్ కూడా సభకు రాబోనని తేల్చి చెప్పేశారు. ఇన్నాళ్లు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని డిమాండ్లు చేసినా.. ఎన్ని ఎత్తులు వేసినా..ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించేందుకు చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఆఖరి అస్త్రాన్ని బయటికి తీశారన్న ప్రచారం నడుస్తోంది. ఎలాగైనా కేసీఆర్ నోరు తెరిపించాలి.. ఆయనతో వివరణ ఇప్పించాలనేదే- మిగతా 11లో



## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రియల్ కోర్టు ఆదేశాలు
- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు

2



## డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం.. జపోరిఝియాపై భీకర దాడులు

- రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా
- నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్స్కీ
- ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందన్న డొనాల్డ్ ట్రంప్
- న్యూయార్క్‌లో ట్రంప్‌తో జెలెన్స్కీ భేటీ అయ్యే అవకాశం

2

## తక్షణమే నిధులు విడుదల చేయండి

- రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి
- "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే
- ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి
- అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు"
- ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నాం
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్

భూసేకరణ, పునరావాసం-పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ. 813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం-పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి - మిగతా 11లో



# సీఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు



- 22ఏ నిషేధిత భూముల జాబితా అంశం
- సీఎస్‌కు నోటీసులు జారీ చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ
- 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ సీఎస్‌కు నోటీసులు జారీ
- ఈ అంశంలో తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశించింది.
- తమ ఆదేశాల విషయంలో తీసుకున్న చర్యలపై 4 వారాల్లో నివేదిక ఇవ్వాలి
- 22ఏ అంశంపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈమేరకు చర్యలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై తక్షణమే స్వతంత్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాల విషయంలో తీసుకున్న చర్యలపై 4 వారాల్లో రిపోర్టు ఇవ్వాలని స్పష్టం చేసింది. 22ఏ అంశంపై హైదరాబాద్‌కు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న కమిషన్ ఈమేరకు చర్యలు తీసుకుంది. 22ఏ నిషేధిత భూములతోపాటు ఇతర భూసంబంధిత సమస్యల పరిష్కారం దిశగా ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉన్నత - మిగతా 11లో



## మరో చైనా కారాదనే భారత్‌పై అమెరికా టార్గెట్!

- టారిఫ్‌లకు అసలు కారణం ఇదేనా?
- 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు
- 2001 సెప్టెంబర్‌లో ఎత్తివేసిన నాటి జార్జ్ బుష్ ప్రభుత్వం

2



## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వాలని కోరిన రైతులను అరెస్ట్ చేశారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ
- అరెస్ట్ చేసిన వారిని విడుదల చేసి, నీళ్లు ఇవ్వాలని డిమాండ్

3లో

# సంపాదకీయం

## జెన్-జీలో తగ్గని బీజేపీ క్రేజ్ !

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల ఫలితాలు దేశవ్యాప్తంగా నవతరం యువత జెన్-జీ మనోగతంపై జరుగుతున్న ప్రచారాలకు తెరదించాయి. కేంద్రంలో బీజేపీ వరుసగా అధికారంలో ఉన్నందున .. ఉద్యోగాలు, నిరుద్యోగం, అగ్నివీర్ వంటి అంశాలను అడ్డంపె ట్టుకుని జెన్-జీ ఓటర్లు బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలానికి క్రమంగా దూరమవుతున్నా రంటూ ఇండియా కూటమి, వామపక్ష వర్గాలు చేసిన ప్రచారాలు డీయూ వేదికగా తేలిపోయాయి. ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో నాలుగు కీలక పోస్టులలో మూడింటిని ఏబీవీపీ ఏకపక్షంగా కైవసం చేసుకోవడం ద్వారా.. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో నేటి తరం యువత ఇప్పటికీ బీజేపీ అనుబంధ సంస్థల వైపే అత్యంత బలంగా నిలబడుతోందని తేలిపోయింది.దేశ నలుమూలల నుంచి వివిధ నేపథ్యాలు, సంస్కృతులు, సామాజిక వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన దాదాపు లక్షన్నర మందికి పైగా విద్యార్థులు ప్రాతినిధ్యం వహించే మినీ ఇండియాలాంటి క్యాంపస్ ఢిల్లీ విశ్వవిద్యాలయం. అలాంటి చోట స్వచ్ఛందంగా పోలింగ్ బూత్‌లకు వచ్చి ఏబీవీపీ అభ్యర్థులకు జైకొట్టారంటే.. యువ ఓటర్లు ఇప్పటికీ మోదీ మార్క్ జాతీయవాదం, స్థిరమైన అభివృద్ధి అజెండాకే పట్టం కడుతున్నారని రుజువవుతోంది. కేవలం భావోద్వేగ నినాదాలకే పరిమితం కాకుండా, లైబ్రరీ టైమింగ్స్ విస్తరణ, క్యాంపస్ స్పెషల్ మెట్రో ఫీడర్ బస్సులు, హాస్టల్ సదుపాయాలు, మహిళా భద్రత వంటి ప్రాక్టికల్ సమస్యలపై నిరంతరం పోరాడే ఏబీవీపీని విద్యార్థులు తమ గొంతుకగా ఎంచుకున్నారు.మరోవైపు ప్రతిపక్షాలు నిర్మించిన నెరేటివ్స్ క్యాంపస్‌లలో ఏమాత్రం పనిచేయలేదనడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష సాక్ష్యం. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐతో పాటు వామపక్ష కూటమి విద్యార్థుల మధ్య ప్రవేశపెట్టిన యాంటీ-బీజేపీ సెంటిమెంట్ క్షేత్రస్థాయిలో పటాపంచలైంది. చివరికి ఆ వ్యతిరేకత కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలకే దారితీసి.. సొంత రెబల్ అభ్యర్థే రికార్డు మెజారిటీతో నెగ్గేలా చేసిందే తప్ప, వ్యవస్థీకృతంగా విద్యార్థులను ఆకట్టుకోవడంలో ప్రతిపక్షాలు ఘోరంగా బోల్తా పడ్డాయి. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, క్యాంపస్‌లలో విశ్వసనీయత సంపాదించుకోవడంలో ఏబీవీపీ వేసిన రూట్ మార్చేలా చేయడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి.ఈ ఎన్నికల సరళిని విశ్లేషిస్తే నవతరం ఓటర్లు కేవలం ప్రతిపక్షాల విమర్శలను గుడ్డిగా నమ్మడం లేదని, ఎవరు క్షేత్రస్థాయిలో పక్కాగా డెలివర్ చేయగలరనే ఆచరణాత్మక ఆలోచనతోనే ఓటేస్తున్నారని స్పష్టమైంది. జెన్-జీ ఓటు బీజేపీ నుంచి చేజారిపోతోందన్నది కేవలం సోషల్ మీడియా బబుల్స్‌లో సాగే ఊహాగానం మాత్రమేనని, వాస్తవ ఎన్నికల బ్యాలెట్ వద్దకు వచ్చేసరికి బీజేపీ భావజాలానికి నవతరం యువత తిరుగులేని మద్దతు లభిస్తోందని ఈ డీయూఎస్‌యూ తీర్పు బలంగా చాటిచెప్పింది. ఇప్పటివరకు ప్రధానంగా ఏకపక్ష సందేశాలకే పరిమితమైన ప్రచార విధానానికి బదులుగా.. ఇకపై యువతతో ద్విముఖ సంభాషణకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువతతో తమ పార్టీకి ఉన్న కమ్యూనికేషన్ లోటును జెన్-జీ ఉద్యమం స్పష్టంగా బయటపెట్టిందని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత తరం బాధ్యతాయుతమైన సమాధానాలు కోరుతోందని వారు విశ్లేషిస్తున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా ఒక్కటే పరిష్కారం కాదని, వ్యవస్థలో సమూల మార్పులు అవసరమనే భావన యువతలో బలంగా ఉందని పార్టీ గుర్తించినట్లు తెలుస్తోందిఎక్స్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు జెన్-జీని సమర్థంగా చేరుకోవడంలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని బీజేపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఈ వేదికలను మరింత సమర్థంగా వినియోగిస్తూ యువతను ఆకర్షిస్తున్నాయని బీజేపీ భావిస్తోంది. దీంతో సోషల్ మీడియా వ్యూహంలో మార్పులు తప్పనిసరి అయ్యాయని నేతలు చెబుతున్నారు. యువత ఎక్కువగా వినియోగించే ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, రెడ్డిట్ మాధ్యమాల్లో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ యోచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా యువకులతో కూడిన సోషల్ మీడియా బృందాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇలాంటి బృందాలు ఉంటే ప్రభుత్వ విధానాలు, పార్టీ సందేశాలను యువతకు వారి భాషలో, వారికి నచ్చే శైలిలో చేరవేయవచ్చని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. యువతతో సమర్థవంతంగా మాట్లాడాలంటే యువతే ప్రధాన పాత్ర పోషించాలని, పెద్దలు కూడా వారితో మాట్లాడేటప్పుడు వారి శైలినే అనుసరించాల్సి ఉంటుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. నరేంద్ర మోదీ వ్యవహరించిన తీరును పార్టీ ఉదాహరణగా చూపుతోంది. విద్యార్థుల ఆందోళనల సమయంలో ప్రధాని సెల్ఫీ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడం యువతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయమని పార్టీ నేతలు చెబుతున్నారు. యువత ఎక్కువ యాక్టివ్‌గా ఉండే సమయాన్ని, వారికి చేరువైన మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా వారితో మమేకమయ్యే ప్రయత్నం చేశారని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, కేంద్ర మంత్రులు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో మరింత చురుకుగా ఉండాలని, ప్రజలతో ఇంటరాక్టివ్‌గా వ్యవహరించాలని కేబినెట్ సమావేశంలో ప్రధాని సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఇటీవల జరిగిన ఎన్డీయే ఎంపీల సమావేశంలో భారతదేశం వివిధ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. యూపీఏ ప్రభుత్వ కాలంతో పోలిస్తే మోదీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల కలిగే ప్రయోజనాలను, చైనాతో పోలికలను, రాష్ట్రాల వారీగా లాభాలను వివరించారు. ఈ తరహా అంశాలను కేవలం గణాంకాల రూపంలో కాకుండా ఇన్‌స్టా రీల్స్, చిన్న వీడియోలు, గ్రాఫిక్స్, ప్లకార్డుల ద్వారా సులభంగా అర్థమయ్యే విధంగా యువతకు చేరవేయాలని పార్టీ ఆలోచిస్తోంది. ప్రభుత్వ విజయాలను ఆకర్షణీయమైన రూపంలో ప్రజెంట్ చేయడం ద్వారా యువతను మరింతగా ఆకట్టుకోవచ్చని భావిస్తోంది.నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంలో రీ-ఎగ్జామినేషన్ విజయవంతంగా నిర్వహించిన తర్వాత వివాదం తగ్గిపోతుందని భావించినప్పటికీ, అది జరగలేదని బీజేపీ నేతలు విశ్లేషిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ చర్యలను విద్యార్థులకు సమర్థవంతంగా వివరించలేకపోవడమేనని వారు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా జెన్-జీతో నిరంతర, పారదర్శక, వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రానున్న రాష్ట్ర ఎన్నికలతో పాటు జాతీయ రాజకీయాల్లోనూ బీజేపీ పట్ల యువత ఆకర్షణ చెక్కుచెదరలేదనడానికి ఈ ఫలితాలే గట్టి తార్కాణంగా నిలుస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

## కమ్యూనిస్టులు ఏకమవ్వాల్సిన వేళ ఇది!



ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనం బీటలు వారుతోంది. ఏ దేశానికీ లేనంత భారీ అప్పు (40 ట్రిలియన్ డాలర్లు)లో కూరుకుపోయింది. డాలర్ ఆధిపత్యానికి స్థానిక దేశీయ క్రాస్ బోర్డర్ కరెన్సీలతో గండి కొట్టాలని బ్రిక్స్ దేశాల కూటమి నిర్ణయించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న ఎడతెగని యుద్ధంతో హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయమేర్పడింది. ఉక్రెయిన్--రష్యా యుద్ధానికి తోడు, యెమెన్‌కు చెందిన హౌతీలు సౌదీ అరేబియా ఆయిల్ కంపెనీలు, పైప్‌లైన్‌లపై నిర్వహిస్తున్న దాడులు ప్రపంచ ఇంధన సమస్యలను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ఎర్ర సముద్రాన్ని, హిందూ మహా సముద్రంతో అనుసంధానించే 'బాబ్--ఎల్--మండేబ్ జలసంధి'పై హౌతీ తిరుగుబాటుదారులు పట్టు బిగించారు. తత్ఫలితంగా చమురు రవాణాకు అత్యంత కీలకమైన మరో జలసంధిలో కూడా నౌకల రాకపోకలకు ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చమురు బ్యారెల్ ధర 110 డాలర్లకు పెరిగింది. ఆధునిక ఆర్థిక కార్యకలాపాలకు జీవనాడి అయిన ఇంధన సరఫరా స్తంభించిపోయింది. ప్రపంచవ్యాప్తంగా నిత్యావసరాల ధరలు భరించలేని స్థాయికి పెరిగిపోయాయి. డోనాల్డ్ ట్రంప్ పదే పదే విధిస్తున్న ఆంక్షలు, పన్నులతో అన్ని దేశాలు తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇంధన సమస్యలు, సప్లై చైన్స్ విచ్ఛిన్నం, కంపెనీల మూత, వడ్డీ రేట్లు, ధరల పెరుగుదల, జీవనోపాధుల విధ్వంసం, నిలిచిపోయిన ఎరువుల సరఫరా మొదలైన సమస్యలు సకల దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేస్తున్నాయి. రష్యా నుంచి చౌక ధరలకు ఆయిల్ కొనుగోలు చేస్తున్న భారత్ సహా ఐదు దేశాలపై అమెరికా 100శాతం పన్నులు విధిస్తూ ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. ఆయా దేశాలలోని వందల కోట్ల ప్రజలకు చౌక ఇంధనం లేకుండా చేయడమే ట్రంప్ లక్ష్యం. మోదీ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అమెరికా చర్యలను చైనా తీవ్రంగా ఖండించింది. ట్రంప్ దీర్ఘకాలంగా అనేక రూపాల్లో భారత ప్రజలపై కత్తిగట్టారు. అయినా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో విదేశీ వ్యాపారంలో మోదీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోతోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలలో చీలికలు సృష్టించింది. బడా సంపన్నులను వదిలి, సామాన్య మధ్య తరగతి కష్టార్జితాలను దోచేస్తున్నారు. ప్రతి వినియోగదారుడు యూపీఐ డిజిటల్ చెల్లింపుల బాధితుడవుతున్నాడు. జీఎస్టీ దోపిడీకి ఇది అదనం. బడా సంపన్నుల 18.50 లక్షల కోట్ల రూపాయల రుణాలను మోదీ సర్కార్ మాఫీ చేసింది. ప్రభుత్వ బ్యాంకుల నుంచి సుభాష్ చంద్ర తీసుకున్న రూ.20,206.54 కోట్ల రుణంలో 6.5 కోట్లు మాత్రమే చెల్లించమని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ చెప్పింది. రూ.20,200 కోట్ల రుణం మాఫీ చేసింది. రుణదాతలు హైకోర్టుకు వెళ్లారు. పేదవాళ్లు తీసుకున్న రుణాలను ముక్కుపిండి వసూలు చేసే బ్యాంకులు... పెద్దలకు ఎందుకు మాఫీ చేస్తున్నాయి? జాతీయ, ప్రాంతీయ పార్టీలు బడా సంపన్నుల సేవకు పరిమితమవుతున్నాయి. ఆయా పార్టీల ప్రభుత్వాల అవినీతి భరించలేని స్థాయికి చేరింది. ప్రజాతంత్ర శక్తులు, కమ్యూనిస్టులు ఐక్యవేదికపై పనిచేయాల్సిన అనివార్యత ఏర్పడింది. ప్రపంచ పరిణామాలు దీనిని బలపరుస్తున్నాయి.

## గిర్రున తిరుగుతోన్న 'విద్యుత్' మీటర్లు
# పరిష్కారమార్గం అదేనా!

అప్పుడెప్పుడో ఫిబ్రవరిలో మొదలైన ఎండాకాలం, బహుశా ఇంకా ముగిసినట్టు లేదు. కొద్ది నెలలుగా అది కొనసాగుతూనే ఉంది. వాతావరణ పరిస్థితులు అలాగే ఉన్నాయి. మధ్యలో కొన్ని రోజులు వర్షాలు కురిసినా అవి వరదలకే దారి తీశాయి. తర్వాత షరామామూలే. విపరీతమైన ఎండలు. వేసవిలో ఉన్నట్టే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

పైగా రాత్రి ఉష్ణోగ్రతలూ భారీగానే ఉంటున్నాయి. ఈ వేడి నుంచి ఉపశమనం కోసం 24 గంటలూ ఫ్యాన్‌లు, ఏసీలు ఆన్ చేసి ఉంచక తప్పడం లేదు. ఇళ్లల్లోనే కాదు ఆఫీస్‌ల్లోనే ఇంతే. నెల తిరిగే సరికి బిల్లు భారీగా వస్తోంది. ఎల్‌నినో ప్రభావం మొదలయ్యాక ప్రతి ఇంట్లో నెలవారీ కరెంట్ బిల్ బడ్జెట్ కనీసం రూ.500 మేర పెరిగింది. అంటే ఆ స్థాయిలో వినియోగం పెరుగుతోందని అర్థం. సరే ఏదో విధంగా ప్రస్తుతానికి పవర్ సప్లై అవుతోంది. నిరంతరం విద్యుత్‌ను వాడుకుంటున్నారు బాగానే ఉంది. కానీ ఇలా ఎంత కాలం? అసలే ఎల్‌నినో ప్రభావం ఇంకా తీవ్రంగా ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. అలాంటప్పుడు డిమాండ్ ఇంకా పెరుగుతుంది. మరి ఆ అవసరాలు తీరేదెలా? ఇప్పుడు అన్ని ప్రభుత్వాల మేధోమథనం ఈ అంశాలపైనే.

### పునరుత్పాదక విద్యుత్తులో సోలార్‌కే ప్రాధాన్యం

సంక్షిప్తంగా చెప్పాలంటే ఈ సమస్యకు పరిష్కారం విద్యుత్ సరఫరాలో వైవిధ్యం పాటించడం. అంటే ఒకే రకమైన విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడడం కాకుండా భిన్నమైన మార్గాలు వెతుక్కోవడం. ఇప్పటికే భారత్ ఈ ప్రయత్నాలు గట్టిగానే చేస్తోంది. ప్రస్తుతం భారత్ క్లీన్ ఎనర్జీపై దృష్టి పెడుతోంది. ఈ మేరకు పునరుత్పాదక విద్యుత్ వనరులపై భారీగానే పెట్టుబడులు పెడుతోంది. అందులో సౌర విద్యుత్‌కు అధిక ప్రాధాన్యతనిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం చూస్తే ప్రస్తుతానికి భారత్‌లో సోలార్ పవర్ సామర్థ్యం 164 గిగావాట్లకుపైగా ఉంది.

ఆ తర్వాత స్థానం విండ్ పవర్‌దే. దాదాపు 58 గిగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. 57 గిగావాట్లకు పైగా హైడ్రోపవర్ ఉత్పత్తి అవుతోంది. ఈ స్థాయిలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా ఎల్‌నినో ప్రభావం ఈ వాటాను ఇంకా పెంచాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది.

### కోటి ఇళ్లకు సోలార్ పవర్ లక్ష్యానికి చేరువలో

విద్యుత్ ఉత్పత్తిలో వైవిధ్యం అనే ప్రస్తావన వస్తే ముందుగా మాట్లాడుకోవాల్సింది సోలార్ పవర్ గురించే. క్లీన్ ఎనర్జీ జాబితాలో సౌర విద్యుత్ అగ్రస్థానంలో ఉంది. ఈ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం తీసుకొచ్చింది. ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేసుకున్న వారికి రాయితీలు అందిస్తోంది. ఈ సందర్భంగా ఓ మాట చెప్పాలి. పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ సెక్రటరీ ఈ మధ్యే ఓ ప్రకటన చేశారు.

2027 మార్చి నాటికి పీఎమ్ సూర్యఘర్ కింద దేశవ్యాప్తంగా 85-90 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందుతుందని వెల్లడించారు. కోటి ఇళ్లకు సౌర విద్యుత్ అందించాలన్న లక్ష్యానికి దగ్గర్లోనే ఉన్నామని చెప్పారు. ఇళ్లలో సుమారు 3-4 కిలోవాట్ల సామర్థ్యం ఉన్న సోలార్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీని ద్వారా నెలకు 300 యూనిట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. తెలుగు రాష్ట్రాలు కూడా ఈ విషయంలో ముందంజలో ఉన్నాయి.

### సౌర విద్యుత్తే శాశ్వత పరిష్కారం!

పీఎం సూర్యఘర్ స్కీమ్ పక్కాగా అమలవుతున్న రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉంది. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల సౌర విద్యుత్ కనెక్షన్లు ఉండాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇక తెలంగాణ కూడా ఇదే స్థాయిలో సౌర విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తోంది. 2030 నాటికి 20 వేల మెగా వాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం నిర్దేశించుకుంది. ఇప్పుడు చేస్తున్న ప్రయత్నాలు బాగానే ఉన్నా రానున్న రోజుల్లో ఈ ఉత్పత్తి కూడా సరిపోకపోవచ్చు. అలాంటప్పుడు ఇంకా పెంచాల్సి ఉంటుంది. ఎల్‌నినోతో ముడి పెట్టి చూస్తే వాతావరణం ఎప్పుడెలా ఉంటుందో చెప్పలేని పరిస్థితి.

ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్న ఈ తరుణంలో సోలార్ విద్యుత్ వైపు ఎంత వేగంగా మళ్లితే అంత మంచిదన్నది ప్రధానంగా జరుగుతున్న చర్చ. పైగా ఈ సోలార్ పవర్ పెట్టుకుంటే కేంద్రం నుంచి సబ్సిడీ కూడా అందుతోంది. ఇక్కడ గమనించా ల్సింది ఏంటంటే సౌర విద్యుత్ వైపు మళ్లడం అనేది ప్రస్తుత ఎల్‌నినోకు తాత్కాలిక పరిష్కారం మాత్రమే కాదు. భవిష్యత్‌లో విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులనైనా ఎదుర్కోవడానికి ఉన్న శాశ్వత మార్గం. "ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో మనందరం విద్యుత్తును బాధ్యతగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సోలార్? విద్యుత్? సరఫరా ఉన్న సమయంలో వినియోగించుకొని, మిగితా సమయంలో తక్కువగా కరెంట్?ను వాడుకోవాలి. దీని ద్వారా విద్యుత్? సరఫరా వ్యవస్థ మీద ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. గృహ వినియోగదారులు వాషింగ్ మెషీన్లు, ఐరన్? వంటివి చేసుకోవాలంటే సోలార్ పవర్ అందుబాటులో ఉన్న సమయంలో, అంటే సాయంత్రంలోపు చేసుకోవాలి" - పృథ్వీతేజ్, ఏపీ ఈపీడీసీఎల్ సీఎమ్?డీ

### విదేశాలపై ఆధారపడకుండా కేంద్రం చర్యలు

వ్యవసాయ రంగంలోనూ పీఎమ్ కుసుమ్ స్కీమ్ ద్వారా సోలార్ విద్యుత్ వినియోగం పెరిగితే చాలా వరకూ క్రైసిస్ నుంచి బయటపడేందుకు అవకాశముంటుంది. ఈ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు గట్టిగానే జరుగుతున్నాయి. క్లీన్ ఎనర్జీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలనే నిర్దేశించుకుంది. ఇటీవలే ఓ మైలురాయి అధిగమించినట్టూ ప్రకటించింది. శిలాజ ఇంధనేతర ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ఈ ఏడాది జులై 31 నాటికి 300 గిగావాట్లకు చేరుకుంది. 2030 నాటికి 500గిగావాట్ల మేర నాన్ ఫాజిల్ కెపాసిటీని సాధించాలని చూస్తోంది. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి వాటా 60శాతంగా ఉంది. ఆ సమయానికి ఈ వాటాను ఇంకా పెంచాలని కేంద్రం భావిస్తోంది.

సౌర విద్యుత్‌పై ఎక్కువగా దృష్టి పెట్టిన కేంద్రం ఈ విషయంలో ఎక్కడా విదేశాలపై ఆధార పడాల్సిన పని లేకుండా చూసుకుంటోంది. దేశీయంగా సోలార్ మాడ్యూల్స్ తయారీ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్(పీఎల్?ఐ) స్కీమ్ కూడా తీసుకొచ్చింది. ఇంత చేస్తున్నప్పటికీ ఇంకా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిపై ఇంకా ఆధారపడాల్సి వస్తోంది. దేశవ్యాప్తంగా రోజువారీ విద్యుత్ ఉత్పత్తిలో ఇంకా 60శాతం బొగ్గు ఆధారంగానే జరుగుతోంది.

### పీక్ అవర్స్‌లో బొగ్గు ఆధారిత విద్యుత్తే అందుతోంది

ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తిలో సోలార్ వాటా భారీగానే ఉన్నా ఇంకా కొన్ని సమస్యలున్నాయి. సౌర విద్యుత్ వినియోగం ఎక్కువగా మధ్యాహ్నం పూట ఉంటోంది. ఆ సమయంలోనే సూర్యరశ్మి ఎక్కువగా ఉండడం ఇందుకు కారణం. కాకపోతే మధ్యాహ్నం దేశవ్యాప్తంగా పవర్ డిమాండ్ అనేది తక్కువగానే ఉంటుంది. అసలు పీక్ అవర్స్ మొదలయ్యేది సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఈ డిమాండ్ విపరీతంగా ఉంటుంది. ఈ సమయంలో గృహ విద్యుత్ వినియోగం భారీగా ఉంటుంది. ఈ సమయానికి సూర్యాస్తమయం అవుతుంది. దీంతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి తగ్గుతుంది. అప్పుడు డిమాండ్‌ను తీర్చడానికి బొగ్గు ఆధారంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌పైనే ఆధారపడాల్సి వస్తోంది. అంటే సోలార్ పవర్ వినియోగానికి పరిమితులు ఉంటున్నాయి. "వర్షాలు లేకపోవడం వల్ల హైడ్రో ఎలక్ట్రిసిటీ కూడా ఉత్పత్తి కావడంలేదు. దీంతో మనం ఎక్కువగా బొగ్గుపై ఆధారపడాల్సి వస్తోంది. సోలార్? మాడ్యూల్లను ఏర్పాటు చేసుకోవాలంటే కాస్త ఖర్చవుతుంది. కానీ ప్రభుత్వం మధ్యతరగతి వారికి సైతం అందుబాటులో ఉండేలా రాయితీలు ఇస్తోంది. 3కిలోవాట్ల వరకు మనకు ప్రోత్సాహకాలు అందుతున్నాయి. దీన్ని 5కిలోవాట్ల వరకు పెంచితే మరింత ప్రయోజనం ఉంటుంది" - పట్నాయక్, విశాఖ ఎంఎస్?ఎంఈ సభ్యులు

### క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో సవాళ్లను అధిగమించాలి

ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏంటంటే సోలార్‌తో పాటు విండ్ ఎనర్జీకి ఓ సమస్య ఎదురవుతోంది. సాధారణంగా ఓ ప్లాంట్ తన సామర్థ్యానికి తగ్గట్టుగా ఎంత బాగా పని చేస్తోంది అనేది నిర్ణయించేది ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్. అయితే వాతావరణ పరిస్థితుల కారణంగా అటు సోలార్‌తో పాటు ఇటు విండ్ ప్లాంట్‌లు పూర్తి సామర్థ్యంతో నడవడంలేదు. దాదాపు 20-25శాతం మేర కెపాసిటీతో మాత్రమే నడుస్తున్నాయి. అదే బొగ్గు విషయానికి వస్తే ఈ ప్లాంట్‌లు దాదాపు 60-85శాతం కెపాసిటీతో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. పైగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందిస్తున్నాయి.అంటే ఇంకా సౌర, పవన విద్యుత్ రంగాల్లో సవాళ్లను అధిగమించాల్సిన అవసరం కనబడుతోంది. పైగా పట్టణీకరణ చాలా వేగంగా జరుగుతోంది. విద్యుత్ అవసరాలు భారీగా పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ఈ తరహా ఇబ్బందులు ఎక్కువ పాలం పాటు ఎదుర్కొంటూపోతే ఆ మేరకు ప్రయోజనాలు కోల్పోక తప్పకపోవచ్చు.

### పునరుత్పాదక విద్యుదుత్పత్తి చేయకతప్పదు!

ఇప్పటికైతే కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సమస్యలు మరీ తీవ్రం కాకుండా అయితే చూస్తోంది. అన్ని విధాలా ప్రత్యామ్నాయాలపైనా దృష్టి పెడుతోంది. అయితే ఇంకా దాటాల్సిన సవాళ్లు ఉన్నాయని మాత్రం అర్థమవుతోంది. భవిష్యత్‌లోనూ ఎల్‌నినో తరహా పరిస్థితులు వస్తుండొచ్చు. మరింకే విధంగా అయినా డిమాండ్ పెరుగుతుండొచ్చు. వాటిని ముందుగానే ఊహించి అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరముంది. 2030 నాటికి పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి పెంచాలని చూస్తున్న కేంద్రం మున్ముందు అవసరాలను దృష్టిలో పెట్టుకోవడం తప్పనిసరని ప్రస్తుత పరిణామాలే చెబుతున్నాయి.

# గణేష్ మండపాలను సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్, రాజేశ్వరరావు

కూకట్పల్లి సెప్టెంబర్ 21 మనమీ వార్త

గణేష్ నవరాత్రుల సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తో కలిసి కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అస్మత్‌పేట్, బోయిన్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్, మూసాపేట్, ఖైతలాపూర్ డివిజన్లలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సందర్శించారు. మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా గణేష్ మండపాలను సందర్శించి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం మండప నిర్వాహకులకు, భక్తులకు వినాయక చవితి మరియు గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి



ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా భక్తిశ్రద్ధలతో ఆనందంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా నిమజ్జనం సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, చెరువులు, నీటి వనరుల్లోకి ఎవరూ దిగకుండా చూసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ విషయంలో కూడా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రాంతాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిచెట్టు--సర్వే ఆఫ్ ఇండియా మార్గంలో భద్రతా చర్యలు పటిష్టం చేయాలి: ములకలపల్లి రాజేష్ ముదిరాజ్







చిలుకానగర్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):

చిలుకానగర్ నుంచి మర్రిచెట్టు మీదుగా సర్వే ఆఫ్ ఇండియాకు వెళ్లే రహదారిపై పోలీసుల నిఘా వ్యవస్థను మరింత పెంచాలని కాంగ్రెస్ పార్టీ చిలుకానగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ కోరారు. ఈ మార్గంలో రాకపోకలు పెరిగాయని, రహదారి పొడవునా నిర్మానుష్య ప్రాంతాలు అధికంగా ఉండటంతో ప్రజల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మర్రిచెట్టు వద్ద నవయుగ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణేష్ మండపం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన సహచరి కార్యక్రమంలో రాజేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ వెంకట్ రెడ్డి, మహిళా వింగ్ సీఐ విక్రమ్ సింగ్, ఎస్‌హెచ్‌ఓ రామలింగారెడ్డి, సెక్టార్ ఎస్ఐ వెంకట్ రామ్ రెడ్డి, మహిళా ఎస్ఐ సమత రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మర్రిచెట్టు మీదుగా సర్వే ఆఫ్ ఇండియాకు వెళ్లే రహదారిపై నిర్మానుష్య ప్రాంతాలు ఎక్కువగా ఉన్నందున అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పోలీసులు నిరంతరం నిఘా కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను పెంచడంతో పాటు భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం నవయుగ యూత్ అసోసియేషన్ సభ్యులు పోలీసు అధికారులను శాలువాలతో సత్కరించి మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘం ఉప్పల్ విభాగం అధ్యక్షురాలు అమరేశ్వరి, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, చిలుకానగర్ విభాగం సహచరి సభ్యులు శోభ, అరుణ, స్వాతి, జానబి, సమతతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిలుకానగర్ ప్రజలు పాల్గొన్నారు.

# వెంకట సాయి నగర్ కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ ప్రారంభం







## - కాలనీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గంలోని వెంకట సాయి నగర్ కాలనీలో రూ.13.75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన డ్రైనేజీ లైన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. నూతన డ్రైనేజీ లైన్ అందుబాటులోకి రావడంతో కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడటంతో పాటు, మిగిలిన ప్రాంతాలను ప్రధాన డ్రైనేజీ వ్యవస్థతో అనుసంధానం చేసేందుకు అవకాశం ఏర్పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వెంకట సాయి నగర్ కాలనీ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాలనీలో డ్రైనేజీ పనులు పూర్తవుతున్న నేపథ్యంలో సీసీ రోడ్ల పనులను కూడా త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. డ్రైనేజీ, రహదారుల పనులు పూర్తయితే కాలనీలో మౌలిక వసతులు మరింత మెరుగుపడి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

వెంకట సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. రూ.13.75 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ లైన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడిందన్నారు. మిగిలిన సీసీ రోడ్ల పనులు కూడా పూర్తయితే కాలనీ మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, చారి, పసుల ప్రభాకర్, ఎం.డి. జాంగీర్, కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, గోపాల్ యాదవ్, సర్వ సత్తయ్య యాదవ్, శివ శంకర్, సంజీవ, బాలయ్య, కమిటీ సభ్యులు జి. అశోక్, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ విద్యాసాగర్, రామకృష్ణ, శివకుమార్, బి. చలపతిరావు, నరేష్, గణేష్, నరసింహారెడ్డి, పి. మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కీర్తి, హరీష్, శేఖర్, చారి, సిద్ధు గౌడ్, బాల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌లో పలు గణనాథులను దర్శించుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):

ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఓల్డ్ భారత్ నగర్, న్యూ భారత్ నగర్ రోడ్ నంబర్--17, సౌత్ స్వరూప్ నగర్‌లో బిల్డర్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన





మండపం, భారత్ నగర్‌లో తలారి నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం, కుమ్మరి బస్తీ కమిటీ హాల్, వినాయక్ నగర్ ప్రాంతాల్లోని గణనాథులను ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆయా వినాయక మండపాల నిర్వాహకులు రజిత పరమేశ్వర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముబారక్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయుర్వేదంపై అవగాహన





(మన మీ వార్త న్యూస్): సెప్టెంబర్ 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

జడ్పిహెచ్ఎస్ ముబారక్ నగర్ లో విద్యార్థిని, విద్యార్థులకు ఆయుర్వేదం పట్ల జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డా. గంగాధర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాలలో ఆయుష్ శాఖ డైరెక్టర్, ఆయుష్ అర్ డి డి వరంగల్ ఆదేశాల మేరకు దినచర్య, ఋతుచర్య, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రపంచంలో ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థిని, విద్యార్థులకు యోగా వైద్యులు డా.తిరుపతి యోగాసనాలు వేయించి యోగా వైద్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాష్టర్ హనుమంతరావు, ఆయుష్ వైద్యులు డాక్టర్ ఫసియోద్దీన్, శ్రీవాణి, ఆయుష్ ఫార్మసిస్ట్ పురుషోత్తం, ఉమా ప్రసాద్, యోగా శిక్షకులు, పారామెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
చిలుకానగర్ పరిసరాల్లో పోలీసుల నిఘా పెంచాలి

# ఖైరతాబాద్ బడా గణేష్‌ను దర్శించుకున్న ఇర్షాద్ ఖాన్( ఉప్పల్ ఖాన్)

బీరప్ప గడ్డ, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):



ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బడా గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఇర్షాద్ ఖాన్‌కు ఘన స్వాగతం పలికారు. గణేష్ ఉత్సవాలు హైదరాబాద్ నగర ప్రజలను భక్తి, ఐక్యత, సోదరభావంతో ఏకం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం మీడియా పాయింట్‌ను సందర్శించిన ఇర్షాద్ ఖాన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. హైదరాబాద్ నగర అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, హైదరాబాద్ నగర ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కోరారు. హైదరాబాద్ నగరంలోని ఐక్యత, సోదరభావం, గంగా-జమునా తహజీబ్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ ప్రజలందరికీ గణేష్ నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ తుమ్మల సందీప్ భూషణ్, పవన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్రాల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా నవీన్ గౌడ్

యాప్రాల్: సెప్టెంబర్ 21:(వార్త ప్రతినిధి):



యాప్రాల్-కౌకూర్ బీజేపీ అధ్యక్షుడిగా ఎం. నవీన్ గౌడ్ (లడ్డుగౌడ్) నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావు సూచనల మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు నవీన్ గౌడ్ తెలిపారు.

ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో యాప్రాల్ డివిజన్‌లో బీజేపీ విజయానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సామాజిక చైతన్యానికి బాపూజీ సేవలు చిరస్మరణీయం- జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య

ఉప్పల్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు, న్యాయవాది, తెలంగాణ సామాజిక చైతన్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీసీ భవన్‌లో ఘనంగా నివాళులర్పించారు. నేషనల్ బీసీ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు





అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ సమాజానికి, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. బీసీ జనరల్ సెక్రటరీ, గ్రేటర్ హైదరాబాద్ జి. రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలం వెంకటేష్, నిఖిల్ సాయి తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళు లర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, బీసీల హక్కులు, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో భీమా యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 మనమీ వార్త:**



వినాయక చవితి సందర్భంగా కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో భీమా యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.
ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో వంశీ కృష్ణ, కార్తిక్ శెట్టి, ప్రశాంత్, రిత్విక్ రెడ్డి, సన్నీ, పాండు, బన్నీ, శేషాంక్, ఆదిత్య, తరుణ్, కార్రే మల్లేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు, స్థానికులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత హోమియో వైద్య శిబిరం

**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):**




11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ బీరప్పగడ్డలోని ఉప్పల్ మోడల్ హై స్కూల్లో సోమవారం ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 150 మంది



శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డా. లింగరాజు మాట్లాడుతూ ప్రజలు ఆయుష్ వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు అవసరమైన వైద్య సహాయం పొందుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఉచిత హోమియో వైద్య శిబిరంలో వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ మందులను వినియోగించుకోవాలని, వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. విజయ, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా. పార్థసారథి, డిప్యూటీ సూపరింటెండెంట్, డా. నోమియా, డా. శారద, పీజీ వైద్య విద్యార్థులు, ఇంటర్న్‌లు తదితరులు పాల్గొన్నారు. వైద్యులు శిబిరానికి హాజరైన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, మందులు అందించారు.

## అంగరంగ వైభవంగా ఉప్పల్ భగాయత్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):**



ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వరుని గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు.




ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టు జడ్జి బాల భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఉప్పల్ ఏసీపీ వెంకట్ రెడ్డి, అడ్మిన్ ఎస్ఐ మధు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ఏడీ రవీందర్, ఎలక్ట్రిసిటీ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. ఉత్సవాలకు హాజరైన విశిష్ట అతిథులు, భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో భారీ పరమశివుని విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు, ఆకట్టుకునే రీతిలో గణేష్ మండపాన్ని అలంకరించడం అభినందనీయమన్నారు. మండపం అలంకరణ, ఉత్సవ ఏర్పాట్లు అశేష భక్తులను ఆకర్షించే విధంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను వారు ప్రశంసించారు.

## రాజేష్ మృతిపై ఎన్ హెచ్ఆర్సీలో పిటిషన్..

**ఈశ్వరమ్మ ఫోన్‌పై విచారణకు డిమాండ్..**

**మృతుడు రాజేష్ మృతి పై సమగ్రమైన విచారణ జరిపించాలి ..**

**ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ...**

**రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్**

**ఎల్‌బీనగర్...:** ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రాజేష్ మృతిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్సీ)లో పిటిషన్ దాఖలు చేసినట్లు మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంపల్లి శివకుమార్ తెలిపారు. రాజేష్ మృతిపై స్వయంచాలకంగా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని పిటిషన్‌లో కోరినట్లు వెల్లడించారు. రాజేష్ మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వనస్థలిపురం ఏసీపీ, సంబంధిత సీఐలను కలిసి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు శివకుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా.. యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్ వ్యవహారంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# ధర్మపురి కాలనీ సాయిబాబా ఆలయంలో రెండు లడ్డూలు దక్కించుకున్న బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు

**- రూ.1.05 లక్షలకు 10 కిలోల లడ్డూ వేలం..**
**రూ.51 లక్కీ డ్రాలో 5 కిలోల లడ్డూ**

**చిల్కానగర్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ధర్మపురి కాలనీ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన లడ్డూ వేలం, లక్కీ డ్రాలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులకు రెండు లడ్డూలు దక్కాయి. ఆలయంలో తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న 10 కిలోల వినాయకుడి లడ్డూను నిర్వహించిన వేలం పాటలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ రూ. 1.05 లక్షలకు దక్కించుకున్నారు. అదే సమయంలో రూ. 51 చొప్పున నిర్వహించిన లక్కీ డ్రాలో సుమారు 600 మంది కూపన్లు కొనుగోలు చేయగా, అందులో 5 కిలోల లడ్డూ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌కు లభించింది. ఒకే ఉత్సవంలో వేలం ద్వారా ఒక లడ్డూ, లక్కీ డ్రా ద్వారా మరో లడ్డూ దక్కడం విశేషమని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 10 కిలోల లడ్డూను బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌కు, 5 కిలోల లడ్డూను బన్నాల గీతా ప్రవీణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తొమ్మిది రోజుల పాటు పవిత్రంగా పూజలు అందుకున్న లడ్డూలు ఒకే కుటుంబానికి రెండుసార్లు దక్కడం శుభసూచకమని అన్నారు. బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు ప్రజల్లో ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తున్నారని అభినందించారు. వారికి ఎల్లప్పుడూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని, ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై వినాయకుడి కృప ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ధర్మపురి కాలనీ శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మాణిక్ ప్రభు, భాస్కర్ రెడ్డి,





శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో పలు గణనాథులను దర్శించుకున్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ హెచ్‌బీ కాలనీ, హబ్సిగూడ, రామంతపూర్, వెంకట్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాల్లోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, మీర్పేట్ హెచ్‌బీ కాలనీ; గాంధీ గిరిజన బస్తీ, హబ్సిగూడ; జేఎస్ఎన్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి; జై సంతోష్ నగర్ టీం ఎస్‌వీఎఫ్ఏ; మహేశ్వరి నగర్; రాంరెడ్డి నగర్; వెంకట్ రెడ్డి నగర్; వాసవి నగర్; కామాక్షి నగర్; రాంశంకర్ నగర్; ఓల్డ్ రామంతపూర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి



ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం వివిధ మండపాల నిర్వాహకులు పరమేశ్వర్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో రామంతపూర్, హెచ్‌బీ కాలనీ, హబ్సిగూడ, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు పెద్దిరాజు సందీప్, కంది శ్రావణ్ రెడ్డి, పోలేపాక అంజయ్య, నామ్ రాజిరెడ్డి, నియోజకవర్గ యూత్



కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ తోఫిక్, కంది ఆగిరెడ్డి, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గణేష్ నాయక్, బాలయ్య బాబు, భాస్కర్, రాజన్న, రమేష్ నాయక్, ధర్మేందర్ నాయక్, సుమన్, శివ, కిషోర్, భాను, గంగపుత్ర, సాగ శ్రీధర్, ముత్యాల జంగయ్య, జంగయ్య, అశోక్, సచిన్, చింటూ, సలీం, నవీన్, గౌతమ్, కిరణ్, రాజు, బెన్నీ తదితరులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్

**యాప్రాల్ సెప్టెంబర్ 21: (వార్త ప్రతినిధి)**

అల్వాల్ మండల పరిధిలోని యాప్రాల్‌లో గల ఏఆర్ దేవరాజు భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అల్వాల్ మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశం జరిగింది. సీనియర్ కామ్రేడ్ బి. నరేంద్ర చారి అధ్యక్షతన, సిపిఐ అల్వాల్ మండల కార్యదర్శి ఏ. అమరావతి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే. రవిచంద్రన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ.. మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, తాగునీటి ఎద్దడి తీర్చడం, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడం, వీధిదీపాలు వేయడం విరివిగా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించడం వంటి ప్రధాన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. జంగయ్య, ప్రజానాట్యమండలి జిల్లా




కార్యదర్శి వెంకటాచారి, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సిహెచ్. తులసి, ఏఐటీయూసీ నాయకుడు కే. రమేష్ సింగ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సల్మాన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వై. వెంకటేష్ పాల్గొన్నారు. సీనియర్ నాయకులు పి. చంద్రయ్య, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. పద్మ, శాఖ కార్యదర్శులు ఏ. స్వామి, టి. కృష్ణ, సదానంద్, ఆర్. కోమల, కె. లక్ష్మి, ఎండి. అక్రమ్, గడ్డం కృష్ణ, చిరంజీవి, జి. గణేష్, సురేష్, పి. మహేష్, నరసమ్మ, లక్ష్మి మహిళా నాయకురాలు ఎన్. సంతోష తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం కేసు నమోదు

**చిట్యాల, సెప్టెంబర్ 21 (మీవార్త)? :**



మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల లక్ష్మి (30) అనే వ్యవసాయ కూలీ అదృశ్యమైనట్లు చిట్యాల పోలీస్ స్టేషన్ లో సోమవారం కేసు నమోదైంది. ?వివరాల్లోకి వెళితే నైన్ పాక గ్రామానికి చెందిన పెరుమాండ్ల దేవేందర్ కు లక్ష్మికి పదేళ్ల క్రితం వివాహం జరిగింది. ఈనెల 20 న ఉదయం దేవేందర్ పనికి వెళ్లగా ఉదయం 10 గంటల సమయంలో లక్ష్మి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం పని నుండి తిరిగి వచ్చిన భర్త చుట్టుపక్కల వెతికినా ఆమె ఆచూకీ దొరకలేదు. దీంతో తన భార్య కనబడటం లేదని తెలుపుతూ భర్త దేవేందర్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆనవాళ్లు అదృశ్యమైన సమయంలో ఆమె ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉంది. ఆమె ఛాయ నలుపు గుండ్రని ముఖంతో సుమారు 150 సెం.మీ ఎత్తు ఉంటుంది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు మొబైల్ నెంబర్ 8712658124 కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రాజ్యాంగ హక్కు కల్పించాలి

**కేంద్ర ప్రభుత్వం ఎస్సీ హోదాపై తీర్మానం ప్రవేశపెట్టాలి: సుప్రీంకోర్టు అడ్వకేట్ సుధీర్ చాటల్ల**



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తూ రాజ్యాంగబద్ధమైన హక్కును అందించాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి, సుప్రీంకోర్టు అడ్వకేట్ సుధీర్ చాటల్ల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, దీపక్ జాన్ నేతృత్వంలో నిర్వహించిన సత్యాగ్రహ సదస్సులో అడ్వకేట్ సుధీర్ చాటల్ల పాల్గొని మాట్లాడారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే అంశంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రిస్టియన్ విభాగం కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జె. చోంగ్తూ

మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టియానా జె. చొంగ్తు,



ఐఏ ఎస్ , రాష్ట్ర వైద్య విద్యా శాఖ సంచాలకు డాక్టర్ వాణి లతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య సోమవారం సందర్శించారు. తొలుత ఆరోగ్యశ్రీ వార్డును పరిశీలించారు. నిన్న ఈ వార్డులో పెచ్చులు ఊడిపడటానికి దారితీసిన పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఏం.జి.ఏం లో అందుతున్న వైద్య సేవలు, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన స్థితిగతులపై ఆర్అండ్‌బీ ఈఈ నరేందర్‌రెడ్డి, టీఎస్ఎంఐడీసీ ఈఈ ప్రసాద్‌లను అడిగి తెలుసుకున్నారు.

ఆస్పత్రి భవనాల భద్రత, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అనంతరం ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది అందుబాటు, విధుల హాజరుపై ఆరా తీశారు.

ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు.

విధులకు సమయపాలనతో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణను కూడా సమీక్షించారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రణాళికలు రూపొందించి అందుకు అనుగుణంగా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టి పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి, వైద్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాథునికి 141 రకాల నైవేద్యాలు

సెప్టెంబర్ 21 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి



వెల్దుర్తిలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథునికి మహిళలు భక్తులు 141 రకాల నైవేద్యాలను సమర్పించారు. శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దఆర్యవైశ్య భవన్లో ఆర్యవైశ్య కులస్తులు వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. స్వామివారికి నిత్య పూజలు అన్నదాన కార్యక్రమాలు సంగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భజనలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో సంఘం బాధ్యులు రమేష్ చందర్ రమేష్ చిన్న రమేష్ రైస్ మిల్ సురేష్ హరిబాబు అశోక్ కుమార్ వీరేశం ప్రభాకర్ గణేష్ లు పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





రామంతపూర్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):

రామంతాపూర్ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీ, భవానినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఏఈ శ్వేతా శ్రీతో కలిసి ఎమ్మెల్యే ఓపెన్ జిమ్‌లను ప్రారంభించి, స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం ఎంతో అవసరమని, ప్రతి ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువతతో పాటు అన్ని వయసుల వారు వీటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వరరావు, సురం శంకర్, చాంద్ పాషా, జహాంగీర్, కొప్పు నర్సింగ్ రావు, బొసాని పవన్, ఆనంద్, సాగర్, మద్దూరి శ్రీనివాస్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, చేగురి శ్రీను, దండు సంతోష్, బాలరాజు, కన్నీ, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువల సమస్యలపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన....

– హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై మరియు సివరేజ్ బోర్డ్.

కౌకూర్, సెప్టెంబర్ 21: (వార్త ప్రతినిధి)

డైనమిక్ మాస్ లీడర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో, కౌకూర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటర్ బోర్డ్ శాఖ అధికారులు కౌకూర్ లోని పెన్షన్‌పురా మరియు హరిజన్ బస్తీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా ఉన్న సీవరేజ్ లైన్ ఓవర్‌ఫ్లో, మురుగు నీటి సమస్యలను అధికారులు పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని, అవసరమైన ప్రాంతాల్లో కొలతలు తీసుకుని సమస్య తీవ్రతను నమోదు చేశారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా తుడిమెళ్ల మల్లికార్జున్ స్థానిక ప్రజలతో కలిసి సీసీ రోడ్లు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడేలా సంబంధిత శాఖల ద్వారా



చర్యలు తీసుకోవాలని కోరారు.

కౌకూర్‌ను అభివృద్ధి చేసి మోడల్ కౌకూర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తుడిమెళ్ల మల్లికార్జున్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డ్ యాప్రల్ సెక్షన్ సూపర్‌వైజర్లు శ్రీకాంత్, నవీన్, కాంగ్రెస్ నాయకులు శివరాజ్, స్థానికులు కిరణ్, కృష్ణ, అరవింద్, మనీష్, రాజ్ కుమార్, ఆరిఫ్, షానవాజ్, అజాజ్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే యజమానులు బైండోవర్

చిట్యాల, సెప్టెంబర్ 21: (మీవార్త)

గణేష్ నవరాత్రి మరియు నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ప్రజల శాంతిభద్రతలకు భంగం కలగకుండా మరియు శబ్ద కాలుష్యాన్ని అరికట్టేలా చిట్యాల పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చిట్యాల మండలం పరిధిలో ఉన్న 7 గురు డీజే యజమానులు మరియు ఆపరేటర్లను తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట సెక్షన్ 126 బీఎన్ఎస్ఎస్ కింద బైండోవర్ చేసినట్లు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ? సుప్రీంకోర్టు మరియు హైకోర్టు ఆదేశాల ప్రకారం అనుమతి లేకుండా అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్ సిస్టమ్స్ లేజర్ లైట్లు మరియు భారీ సౌండ్ ట్రక్కుల వాడకాన్ని పూర్తిగా నిషేధించడం జరిగింది. వీటి వల్ల వృద్ధులకు చిన్నపిల్లలకు మరియు రోగులకు తీవ్ర



ఇబ్బంది కలగడంతో పాటు ప్రజా శాంతికి భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఎస్ఐ తెలిపారు. అందులో భాగంగానే ఈ ముందస్తు చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు.

- బైండోవర్ అయిన డీజే యజమానులు ఆపరేటర్లు
- బైస కిరణ్ చల్లగరిగ
- బండి శ్రీను లక్ష్మీపురం తండా వోడితల ?పర్లపెల్లి సంపత్ నవాబ్ పేట్ ?చెనమల్ల మహేష్ జూకల్
- జంగా రమేష్ చల్లగరిగ
- మహ్మద్ జవీద్ వోడితల
- వడ్నాల శ్రీనాధ్ చల్లగరిగ
- ఎవరైనా నిబంధనలను అతిక్రమించి అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వెంటనే డీజే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

ఉత్సవాలను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు యువత మరియు ఉత్సవ సమితి సభ్యులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.

# ఎంజీఎంవరంగల్.-వటటంటిలేటర్‌పై

# వరంగల్ అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి ‘ఎంజీఎం’ దుస్థితి.

మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

-ఆరోగ్యశ్రీ వార్డులో పైకప్పు కూలి రోగులు గాయపడటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట.

-ఘటనా స్థలాన్ని పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.

-ఆరోగ్యశాఖను గాలికొదిలేసిన మంత్రి రాజనర్సింహ వెంటనే రాజీనామా చేయాలి!

-ఆసుపత్రి వద్ద బీజేపీ నేతలను అడ్డుకున్న పోలీసులతో తీవ్ర వాగ్వాదం.

-మంత్రులు, ఎమ్మెల్యేలకు పదవులపై, కమిషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు: - కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఘాటు విమర్శలు.

-పదవుల వేటలో పడి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచుతారా?.. కొండా సురేఖ, నాయిని రాజేందర్ రెడ్డిల స్వార్ధ రాజకీయాలు.

ఉత్తర తెలంగాణకే తలమానికమైన, వరంగల్ నగరంలోని అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అయిన ఎంజీఎం ఆసుపత్రి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనం వల్ల వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతోందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

నిన్న ఎంజీఎం ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ వార్డులో అకస్మాత్తుగా ఆస్పత్రి పైకప్పు పెచ్చులు ఊడిపడి, చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే.

ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించేందుకు ఈరోజు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు బీజేపీ నాయకులు ఎంజీఎం ఆసుపత్రికి చేరగా, ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకోవాలని చూసిన పోలీసులతో బీజేపీ నాయకులకు మొదటగా తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల ఆంక్షలను ధిక్కరిస్తూ బీజేపీ శ్రేణులు నిన్న ప్రమాదం



జరిగిన ఆరోగ్యశ్రీ వార్డు ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడి వాతావరణంలో రోగులు పడుతున్న ఇబ్బందులను, భవన శిథిలావస్థను చూసి నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

-పదవులపై, కమిషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు. అనంతరం గంట రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ప్రజాప్రతినిధులపై నిప్పులు చెరిగారు. “స్థానిక కాంగ్రెస్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు కేవలం వారి పదవులపై, కమిషన్లు వసూలు చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై, ప్రజల ప్రాణాలపై అస్సలు లేదు” అని ఘాటుగా విమర్శించారు. నిరుపేద ప్రజలకు అత్యాధునిక ఉచిత వైద్యం అందించాల్సిన ఆరోగ్యశ్రీ వార్డులోనే పైకప్పు కూలి రోగుల ప్రాణాల మీదకు రావడం అధికారుల, పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

-రోగాల నుండి కాపాడాల్సిన ఆసుపత్రే వెంటిలేటర్ పై ఉంది

ప్రజలను రోగాల బారి నుండి కాపాడాల్సిన ఎంజీఎం ఆసుపత్రి, ఈరోజు అధికారుల నిర్లక్ష్యం వల్ల తానే వెంటిలేటర్‌పై ఉన్న దుస్థితికి చేరింది. కనీస మౌలిక వసతులు ఈ ఆసుపత్రిని చూసి వరంగల్ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు అని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రోగులను కాపాడలేకపోతున్న ఇటువంటి నిర్లక్ష్యపు అధికారులపై మరియు వైద్య శాఖపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



-పేరు గొప్ప ఊరు దిబ్బగా మారిన ఎంజీఎం ఆసుపత్రి భవనాల భద్రతపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని, గాయపడిన బాధితులకు ప్రభుత్వం మెరుగైన వైద్యంతో పాటు తగిన నష్టపరిహారం అందించాలని, ఆరోగ్యశాఖను గాలికొదిలేసిన మంత్రి రాజనర్సింహ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, వైద్య రంగంలో వారి వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గంట రవికుమార్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శిలు గోకే వెంకటేష్, వెంకట్ రావు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు టేకుమట్ల రేణుక, కూచన క్రాంతి కుమార్, ఎర్రగోళ్ల భరత్ వీర్, బిజెపి జిల్లా నాయకులు అంకాల జనార్ధన్, బైరి శ్యాంసుందర్, నోముల రతన్, గోగికార్ అనిల్,చిలువేరు రాజేందర్, మాచర్ల దీన్ దయాల్, గుర్రాల చంద్రమౌళి, గడ్డం మహేందర్, కర్నే రవీందర్, మందోటి మహేందర్, షేర్ల అనిల్, కోమాకుల నాగరాజు, మడిపల్లి నాగరాజు, మార్త ఉషారాణి, స్వర్ణజ, శైలశ్రీ, సుజాత, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, సీతా నాగరాజు, రజనీష్ మరియు తాళ్లపల్లి శ్రీనివాస్, జెట్లింగ్ శివ, బోడకుంట్ల శివ, ఆడేపూ రవి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామంతపూర్‌లో గణనాథుడి ఉత్సవాలు-అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్



**రామంతపూర్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):** రామంతపూర్ డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. వివిధ వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ రామంతపూర్ డివిజన్‌లోని పలు వినాయక మండపాలను సందర్శించి, గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు చోట్ల నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఇంద్రానగర్, శ్రీనివాస్ రావు--నేతాజీ నగర్, అరవింద్ నగర్, సత్యనారాయణ స్వామి టెంపుల్, అంబేద్కర్ సేవా సంఘం, ఓల్డ్ రామంతపూర్ చౌరస్తా, శ్రీనగర్ కాలనీ, కేసీఆర్ కమాన్ రోడ్, కృష్ణ హోటల్ చౌరస్తా, శారదా నగర్, ఇంద్రానగర్ తదితర ప్రాంతాల్లోని వినాయక మండపాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు భక్తితో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించే వేడుకలని అన్నారు. అన్నదానం నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల ప్రతినిధులను అభినందించారు. సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఇర్షాద్ ఖాన్( ఉప్పల్ ఖాన్)







**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):**

బీరప్పగడ్డ డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పలు వినాయక మండపాలను సందర్శించి, ఉత్సవాల్లో పాల్గొన్నారు. వివిధ మండపాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని నిర్వాహకులు, యువత, మహిళలు, కాలనీ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. మండపాల వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. బీరప్పగడ్డ డివిజన్‌లోని సౌత్ ప్రశాంత్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన సందర్శించారు. అలాగే మల్లన్న టెంపుల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీరప్పగడ్డ బస్తీలో మసీదు సమీపంలో ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించి నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బజరంగ్ బలి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీరప్పగడ్డ బస్తీ దవాఖాన సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి యువతతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. రాయల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీరప్పగడ్డ మండే మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి నిర్వాహకులు, స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మండపాల నిర్వాహకులు, యువత, మహిళలు, బీరప్పగడ్డ డివిజన్ ప్రజలకు ఇర్షాద్ ఖాన్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై ప్రతి కాలనీ అభివృద్ధి, ప్రజా సేవ కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్యకు జీవిత ఖైదు

- పకడ్బందీ దర్యాప్తు.. బలమైన సాక్ష్యాధారాలతో నిందితురాలికి శిక్ష
- శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**మనోహరాబాద్ సెప్టెంబర్.21 మన మీ వార్త ప్రతినిధి**

మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో జరిగిన హత్య కేసులో నిందితురాలికి జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.6,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.ఎస్పీ వివరాలు వెల్లడిస్తూ.. పర్కిబండ గ్రామానికి చెందిన మురళికి, మనోహరాబాద్‌కు చెందిన విజయలక్ష్మితో సుమారు 22 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ విషయాలపై తరచూ వివాదాలు జరుగుతుండటంతో మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో కూడా పంచాయతీలు నిర్వహించి ఇరువురికి నచ్చజెప్పారు.మురళికి సుమారు 18 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో అప్పటి నుంచి పనికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి.ఈ క్రమంలో 15.03.2021 రాత్రి మురళి మంచంపై నిద్రిస్తున్న సమయంలో విజయలక్ష్మి రోకలిబండతో అతనిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 16.03.2021న అప్పటి మనోహరాబాద్ ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అప్పటి దర్యాప్తు అధికారి తూప్రాన్ సీఐ స్వామిగౌడ్ పూర్తి స్థాయిలో





సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజాగౌడ్, ప్రస్తుత మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి కేసు విచారణను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితురాలికి జీవిత ఖైదుతో పాటు రూ.6,000 జరిమానా విధించారు. కేసు విచారణలో కోర్టు లైజన్ అధికారులు ఎస్సై విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సిడిఓ మహిపాల్ రెడ్డి సహకరించారు. నిందితురాలికి శిక్షపడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసి పటిష్టమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్పించిన దర్యాప్తు అధికారులు కోర్టు లైజన్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# రైతు హామీల అమలుకై
# కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర





**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 21, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

ఠ ఈ నెల 27 నుంచి రైతుల హామీల అమలుకై కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి తెలిపారు. సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి అధ్యక్షతన సైకిల్ యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నుంచి బోధన్ నుండి ప్రారంభమై, అక్టోబర్ 4వ తేదీన జగిత్యాల వరకు దాదాపు 180 గ్రామాల మీదుగా కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. షరతులు లేకుండా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలని, అన్ని రకాల వడ్లకు బోనస్ అందించడంతో పాటు, మేనిఫెస్టోలో పేర్కొన్న 10 రకాల పంటలకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 ఆర్థిక సాయం అందించాలని, పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని, నిజామాబాద్ నగరంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ (బోధన్), ముత్యంపేట్ చక్కెర కర్మాగారాలను తెరిపించాలని, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్ పీవో) తగిన ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించాలన్నారు.రైతుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ సైకిల్ యాత్రలో అన్నదాతలు, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల ఇందూర్ రైతాంగ కల అయిన జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ మంజూరు చేస్తే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాలయ నిర్మాణానికి స్థలం ఇవ్వకుండా జాప్యం చేస్తుందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎరువులపై లక్షల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ, పీఎం-కిసాన్ ద్వారా ప్రతి ఏటా ఆర్థిక సాయం అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోంది. కానీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుల హక్కుల సాధనకై బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ సైకిల్ యాత్రలో రైతులు, సంఖ్యలో కదలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చ నాయకులు వెల్మ గంగారెడ్డి, అంతిరెడ్డి హరీష్ రెడ్డి, తోట చిన్నయ్య, జిల్లా పదాధికారులు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ లో చేరిన వారితో మా,టి యు సి ఐ కి సంబంధం లేదు. వారు మా సభ్యులు కారు

- ప్రగతిశీల ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు అండ్ క్లీనర్ వర్కర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి కే.సాయన్న

**నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 21(మన మీ వార్త)**

సోమవారం రోజున టి యు సి ఐ నుండి సిఐటియులో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల సంఘం సభ్యులు చేరినట్లు ఆ సంఘం నాయకులు ప్రకటించిన దానిలో ఏమాత్రం వాస్తవం లేదని ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ మరియు క్లీనర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే సాయన్న తెలియజేశారు . ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ సభ్యులు కాని వారిని, సభ్యులుగా ప్రకటించుకోవడం సరి కాదని వాస్తవం తెలుసుకొని ప్రకటించుకోవాలని, సాయన్న తెలియజేశారు. చేరని వారిని చేరినట్టు ప్రకటించుకోవడం ఆ సంఘానికి తగదని ఇది మంచి సాంప్రదాయం కాదని హితవు పలికారు. బస్సు డ్రైవర్లు మరియు కండక్టర్లు ఎవరు కూడా అయోమయానికి గురి కావద్దని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్,జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి

**మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్. కిషోర్ కుమార్, డిఆర్వో విజయ లక్ష్మి,హౌసింగ్ పిడి విష్ణు వర్ధన్ రెడ్డి లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణికి మొత్తం 243 దరఖాస్తులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 60, జీడబ్ల్యూఎంసీ కి 84 , హౌసింగ్ శాఖకు 35, ఇతర శాఖలకు సంబంధించిన 64 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ డీఆర్డివో పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిశీలించి,పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గణేష్ గారు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి ఉదయం 10 గంటలకు ప్రారంభమైనదని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వినతులను సమర్పించారు.

## తాగునీరు అందించండి సార్

- పెద్ద ధర్మారంలో ప్రజల ఆవేదన

**కాసిపేట, సెప్టెంబర్ 21:(మన మీ వార్త మండల ప్రతినిధి)**





మండలంలోని పెద్ద ధర్మారం గ్రామంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తెలంగాణ రక్షణ సేన కాసిపేట మండల ఇన్‌చార్జి సోదరి సురేష్ ఆధ్వర్యంలో ఈ ఫిర్యాదు అందజేశారు.గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల పరిసరాల్లో నిలిచిపోతోందని గ్రామస్థులు తెలిపారు. దీంతో దోమల బెడద తీవ్రంగా పెరిగిందని, జ్వరాల వ్యాప్తి భయాందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మురుగునీటిని తొలగించి, ఫాగింగ్ నిర్వహించడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ "మీకు దండం పెడతాం సార్.. మాకు తాగునీరు అందేలా చేయండి" అంటూ అధికారులను వేడుకున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించి గ్రామస్థులకు తాగునీరు అందించాలని కోరారు.తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించి గ్రామంలో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మండల యువజన నాయకులు గంగాధరి రాజ్‌కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడికి
## జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు

**కాసిపేట, సెప్టెంబర్ 21:**



మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన టీజీటీ (సైన్స్) జాడి ప్రవీణ్ రాష్ట్రస్థాయి జెట్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు--2026కు ఎంపికయ్యారు. విద్యార్థులకు విజ్ఞానశాస్త్రాన్ని సృజనాత్మకంగా బోధిస్తూ వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తున్నందుకు జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ (జెట్) సంస్థ ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది. ప్రవీణ్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు సైన్స్ ఫెయిర్లు, నూతన ఆవిష్కరణల ప్రాజెక్టులు, సైన్స్ డ్రామాలు, క్విజ్‌లు తదితరాల్లో పాల్గొంటున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి విజ్ఞాన కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారు. వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధనం తదితర అంశాలపై వినూత్న ప్రాజెక్టులను చేపట్టేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

అలాగే ఉపాధ్యాయులకు వనరుల వ్యక్తిగా, శిక్షకుడిగా వ్యవహరిస్తూ నూతన బోధనా పద్ధతులపై తోటి ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా జాడి ప్రవీణ్ మాట్లాడుతూ.. అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రవీణ్‌కు అవార్డు రావడంపై పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పొట్టపెల్లి( కే )లో చేయూత పెన్షన్ల వెరిఫికేషన్

**లక్ష్మణ్ చందా సెప్టెంబర్ 22 (మన మీ వార్త)**



మండలంలోని పొట్టపెల్లి (కే )గ్రామంలో చేయూత పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను సోమవారం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకింది ముకేశ్ , పంచాయతీ కార్యదర్శి ప్రియాంక రెడ్డి తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు.

## గణనాథునికి జిల్లా ఎస్పీ మహేష్
## బి గితే దంపతులు ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం**

**రాజన్న సిరిసిల్ల :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## పనిముట్ల సమస్యలు పరిష్కరించాలి

- కాసిపేట-1 గని మేనేజర్‌కు ఏఐటీయూసీ వినతి




కాసిపేట, సెప్టెంబర్ 21 :(మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట-1వ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పనిముట్లు, రక్షణ పరికరాల కొరతను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం గని మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. గనిలో నెలకొన్న పనిముట్ల సమస్యలను గతంలో గని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మందమర్రి జనరల్ మేనేజర్ స్ట్రక్చర్ సమావేశం, కొత్తగూడెం ప్రధాన కార్యాలయ సమావేశాల్లోనూ ప్రస్తావించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తాజాగా వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. కొత్త ఎస్‌డీఎల్ యంత్రాలను, వాటికి అవసరమైన విడిభాగాలను సమకూర్చాలని, డ్రిల్ రాడ్లు, డ్రిల్ బిట్లను సరిపడా, నాణ్యమైనవి అందించాలని కోరారు. రూఫ్ బోల్టులు, రేసింగ్ క్యాప్సిల్స్, బేరింగ్ ప్లేట్లు, కీర్లు, గిరిమిట్లు, ఫేస్ బోల్టులు, ఫిష్ ప్లేట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే క్యాప్‌ల్యాంప్ సామగ్రి, మ్యాన్‌రైడింగ్ సామగ్రి, ట్రామార్ జాములు, చేతి తొడుగులు, హాయిస్ట్ రోపులు, బూట్లు, హెల్మెట్లు తదితర రక్షణ పరికరాలను నాణ్యతతో, కార్మికులందరికీ సరిపడా అందించాలని కోరారు. పుషర్ చెమ్మసులు, తట్టలు, పంపులకు నాణ్యమైన ప్యాకింగ్ తాడు, క్యానిస్టర్లు, డిటోనేటర్లకు అవసరమైన సంచులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా వినతిపత్రంలో ప్రస్తావించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ సామగ్రి అందించాలని వారు కోరారు.

## హనుమకొండ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష



మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కుడా పరిధిలో ఉన్న మండలాల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కుడా పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల వారీగా పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులు పోర్టల్ లో అప్ లోడ్ చేసిన పత్రాలు, క్షేత్రస్థాయిలో అధికారులు స్థల పరిశీలన చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కర చర్యలు చేపట్టాలన్నారు.
ఈ సమావేశంలో కుడా సీపీవో అజిత్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ 14 వ వర్ధంతి వేడుకలు ..

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 21



ఈరోజు హుజురాబాద్ పట్టణంలో ఆర్టీసీ డిపో క్రాస్ రోడ్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద హుజురాబాద్ పద్మశాలి సమాజం కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని హుజురాబాద్ పద్మశాలి సమాజం నాయకులు నివాళులర్పించి పూలమాలలు వేసి ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు పద్మశాలి నాయకులు మాట్లాడుతూ... కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని కొండా లక్ష్మణ్ బాపూజీ గారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పూజించారని తెలంగాణ ఏర్పాటు నిమిత్తం తన సొంత ఇంటిని కూడా త్యాగం చేశారని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా ఆర్థిక వనరులు సమకూర్చడంతో పాటు పదవులను కూడా తృణప్రాయంగా వదిలేసి ప్రజా శ్రేయస్సు కొరకు మాట తప్పనివాడుగా మడమ తిప్పని వాడుగా ఆనాటి నిరంకుశ నవాబులు గడగడలాడించిన వీరుడుగా కొనియాడారూ ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సమాజం నాయకులు చిలుక మారి శ్రీనివాస్, వేముల యాదగిరి, మచ్చికట్ల కమలాకర్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి ,సబ్బని రాజేందర్ ,విడపు రాజు, ఆడెపు సూర్యం, చశీదుపట్ల జనార్ధన్, సంగెం భాస్కర్, సంగెం శ్రీధర్, మంద బిక్షపతి, మార్తా రవీందర్, కొండా గణేష్, మండల యాదగిరి, మంచి కట్ల వెంకటరాజం, సంగెం శ్రీనివాస్(చిక్స్), సంగెం ఐలయ్య, సంగెం శ్రీనివాస్ (మెడికల్), వల్గొండ కుమార్, వేముల రమేష్, ఎలిగేటి ఉపేందర్ మరియు అధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు

# హనుమకొండ SIR--2026పై రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





అక్టోబర్ 25లోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.
సోమవారం హైదరాబాద్ నుండి ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వీటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చివరి నిమిషం వరకు ఫారం-6, 7, 8 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు.
డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు.
ప్రతి బీఎల్‌ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.
ఎస్ఐఆర్--2026కు సంబంధించిన అన్ని పనులను 25-10-2026లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను చివరి క్షణంలో అవసరమయ్యే సవరణలు, ఇతర ప్రక్రియల కోసం కేటాయించుకోవాలని ఆదేశించారు. ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఫారం-6తో పాటు అవసరమైన డిక్లరేషన్, సంబంధిత పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్‌ఓలు మాత్రమే పంపిణీ చేయాలని, బీఎల్‌ఏలను నోటీసుల పంపిణీ ప్రక్రియలో పాల్గొననివ్వకూడదని స్పష్టం చేశారు.
అవసరమైన సందర్భాల్లో బీఎల్‌ఏలు ఇళ్లను గుర్తించడంలో సహకరించవచ్చని తెలిపారు. బీఎల్‌ఏ ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
వయోవృద్ధులు, దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంపై బీఎల్‌ఓలు సంబంధిత ఓటర్లకు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు.
బీఎల్‌ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లాలోని పరకాల నియోజకవర్గంలో అనర్హులుగా గుర్తించబడిన 99మందికి తగు కారణాలతో ఉత్తర్వులు జారీ చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కు సూచన చేయగా దీనిపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ఆదేశానుసారం ఉత్తర్వులు జారీ చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రైస్తవ హామీల అమలులో ప్రభుత్వం విఫలం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో క్రైస్తవ ప్రజా ఆగ్రహ సభ

హైదరాబాద్, సెప్టెంబర్ 21 ( మన మీ వార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ క్రైస్తవులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయలేదని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి ఆరోపించింది. క్రైస్తవుల సమస్యలపై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కనీసం చర్చించకపోవడం విచారకరమని పేర్కొంది. క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జెరూషలేం మత్తయ్య నాయకత్వంలో సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్‌లో "క్రైస్తవ ప్రజా ఆగ్రహ సభ" నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న క్రైస్తవ డిక్లరేషన్ హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా పాస్టర్లకు నెలకు రూ.15 వేల గౌరవ వేతనం, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు క్యాబినెట్ తీర్మానం చేసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం, మైనార్టీల రక్షణకు ప్రత్యేక చట్టం, క్రిస్టియన్ భవన్ నిర్మాణం, క్రైస్తవులకు సమాధుల స్థలాల కేటాయింపు, బీసీ క్రైస్తవుల జనాభాను అధికారికంగా గుర్తించి తగిన ప్రాతినిధ్యం కల్పించడం వంటి హామీలను అమలు చేయాలని కోరారు.
అలాగే మైనార్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకం, చర్చిల నిర్మాణ అనుమతులకు ఆన్‌లైన్ విధానం, క్రైస్తవులకు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో ప్రాతినిధ్యం, జెరూషలేం యాత్ర పథకాన్ని పునఃప్రారంభించడం వంటి హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైతే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీతో పాటు సంబంధిత ప్రభుత్వ బాధ్యులపై చీటింగ్, నమ్మకద్రోహం తదితర చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ముందుకు సాగుతామని సభలో హెచ్చరించారు.
క్రైస్తవ సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో తెలుగు బిషప్ కౌన్సిల్ ఆర్గనైజర్ బిషప్ ఎం. సామ్యూల్, రెవ. ఎ. జైపాల్, దళిత క్రైస్తవ ఫోరం భాస్కర్ పాల్, శ్యాంసన్, ఎం. నాగయ్య పాల్, క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి ప్రతినిధి జెరూషలేం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాసెప్టెంబర్ 26న ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.

- కంబాలపల్లి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లు.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మహబూబాబాద్ జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను సెప్టెంబర్ 26, 2026న కంబాలపల్లి చెరువు వద్ద ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు..మహబూబాబాద్ జిల్లాలోని సహజ సౌందర్యం, చెరువులు, జలపాతాలు, చారిత్రక, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక ప్రదేశాలను ప్రజలకు పరిచయం చేయడంతో పాటు, జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.
కంబాలపల్లి చెరువుతో పాటు బయ్యారం చెరువు, గుంజేడు ముసలమ్మ దేవాలయం, కురవి వీరభద్రస్వామి దేవాలయం, బీముడి పాదం జలపాతం తదితర పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సుందరీకరణ, సందర్శకులకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.
ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళలు, సంప్రదాయాలు మరియు జిల్లా సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.
పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, స్థానిక కళాకారులు, హస్తకళాకారులు, చిన్న వ్యాపారులు మరియు ఇతర వర్గాలకు ఆర్థిక అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
జిల్లా ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పర్యాటక రంగానికి చెందినవారు, అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. "మహబూబాబాద్ జిల్లా ప్రకృతి సౌందర్యం, చారిత్రక, ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రపంచానికి పరిచయం చేసి, పర్యాటక రంగం ద్వారా స్థానికంగా ఉపాధి మరియు ఆర్థిక అవకాశాలను పెంపొందించడమే లక్ష్యం" అని జిల్లా కలెక్టర్ తెలిపారు.
తేదీ: 26 సెప్టెంబర్ 2026



వేదిక: కంబాలపల్లి చెరువు, మహబూబాబాద్ జిల్లా
కార్యక్రమం: ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లాలోని యువత, ప్రజలు, పర్యటకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ సోమవారం ఒక్క ప్రకటనలో తెలిపారు.
జిల్లా కలెక్టర్ మహబూబాబాద్.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు

**వనపర్తి** : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్‌గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ చేయాలని డిమాండ్. త్వరగా ఆమెకు మళ్ళీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పక్షాన తెలియజేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ మరియు కొమ్మవారి మస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారులు గంధం గట్టయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలి...

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 2026--27లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల నిధులు విడుదల
- ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల.. లబ్ధిదారులకు పరిహారం చేరేలా చర్యలు చేపట్టాలి
- అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి

**మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి వారం పురోగతిపై సమీక్షించాలి రైతులతో సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం, మార్కెట్ విలువకు సమీపంగా పరిహారం అందించాలి నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్‌అండ్‌ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు

క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు.



భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.

భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ...

జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీ వో వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

**మన మీ వార్త సెప్టెంబర్ 21 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ఈ నెల 23న నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి గుర్తించిన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను అంచనా వేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బారికేడ్లు, విద్యుద్దీపాలు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడంతోపాటు గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో సామర్థ్యానికి మించి ప్రజలు గుమిగూడకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఊరేగింపులు నిర్ణీత మార్గాల్లో, నిర్ణీత సమయాల్లో కొనసాగేలా ఉత్సవ కమిటీలకు ముందస్తు సూచనలు ఇవ్వాలన్నారు.

నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు రెప్పపాటు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యామ్నాయ విద్యుత్ దీపాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.



జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద నీటి పరిస్థితులను నీటిపారుదల, మత్స్య శాఖల అధికారులు పరిశీలించాలని తెలిపారు. నిమజ్జనానికి అనువైన ప్రదేశాలను నిర్ధారించి అవసరమైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులు, వృద్ధులు నీటి ప్రదేశాల సమీపానికి వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి నిమజ్జన ప్రాంతంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉండాలన్నారు. అన్ని మండలాల్లో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ వారి సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ శ్రీబ తమ పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, అత్యవసర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నిమజ్జనం పూర్తయిన వెంటనే వ్యర్థాలను తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని పురపాలక, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు.

లోటుపాట్లకు తావులేకుండా రెవెన్యూ, పోలీసు, పురపాలక, పంచాయతీ, మత్స్య, గనులు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, భూగర్భ జల, రహదారులు భవనాలు, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు పురపాలక కమిషనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి, గనులు భూగర్భ శాస్త్ర శాఖ సహాయ సంచాలకుడు, సహాయ కార్మిక అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డీఎస్పీ డీసీఆర్బీ, జిల్లా అగ్నిమాపక అధికారి, భూగర్భ జల శాఖ ఉప సంచాలకుడు, రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా నీటిపారుదల అధికారి, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు,
పోలీస్ స్టేషన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హలో ముదిరాజ్ చలో సిరిసిల్ల "26"న ముదిరాజ్ సింహ గర్జన మహాసభ



**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రం లోని మండల ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఈ నెల 26వ తారీఖున హలో ముదిరాజ్– చలో సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ సభ ముఖ్య ఉద్దేశం ఆనాటి కాలం నుండి ముదిరాజులు వెనుకబాటు తనానికి మరియు హక్కుల సాధనకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్టు రాబోయే కాలాలలో ముదిరాజులను రాజకీయంగా ఉద్యోగపరంగా అవకాశాలను కల్పించడానికి రిజర్వేషన్లు (బీసీ – డి నుండి బీసీ – ఏ) లోకి మార్చాలని , ముదిరాజ్ మత్స్య కారులకు వయస్సు 50"స0!! నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యునికి పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని ముదిరాజుల బాణీని వినిపించడానికి ఈనెల లో 26న సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జనరి సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు

## డిప్యూటీ జైలర్‌గా చెప్పి ఫోన్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

భార్య కనిపించకపోవడంతో భర్త పోలీసులకు ఫిర్యాదు

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబరు 21:**

డిప్యూటీ జైలర్‌గా పరిచయం చేసుకుని తనకు ఫోన్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సికింద్లాపూర్‌కు చెందిన ఎర్ర నర్సింలు శివ్వంపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు వివరాల ప్రకారం.. నర్సింలుకు సుమారు పదేళ్ల క్రితం పోతారం గ్రామానికి చెందిన సునితతో వివాహం కాగా,వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ నెల 19న కుటుంబ విషయమై భార్య సునిత, ఆమె తల్లి మధ్య గొడవ జరిగినట్లు నర్సింలు పేర్కొన్నారు.అనంతరం 20న ఉదయం సీడ్ కంపెనీలో పనికి వెళ్తున్నానని చెప్పి సునిత ఇంటి నుంచి వెళ్లినట్లు తెలిపారు.మధ్యాహ్నం సమయంలో తన ఫోన్‌కు ఓ వ్యక్తి కాల్ చేసి తాను డిప్యూటీ జైలర్‌ను మాట్లాడుతున్నానని, సునిత తనపై ఎస్పీ మేడమ్‌కు ఫిర్యాదు చేసిందని,ఆమె ఆదేశాల మేరకు నర్సింలును జైలుకు తీసుకెళ్లాలని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం ఫోన్ చేసిన వ్యక్తి చెన్నాపూర్ సామ్యతండాకు చెందిన కాట్రోత్ సురేష్‌గా తెలిసిందని నర్సింలు తెలిపారు.భార్య కోసం వెతుకుతుండగా ఆమె శివ్వంపేటలో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులను ఆశ్రయించినట్లు చెప్పారు. తనను డిప్యూటీ జైలర్‌గా పరిచయం చేసుకుని ఫోన్ చేసిన వ్యక్తిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## శ్రీ బాల వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక హోమం పూజలు

- శ్రీ బాల వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వైభవంగా జరిగింది





**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 21 (మన మీ వార్త)**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో శ్రీ బాల వినాయక యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున శ్రీ వినాయక హోమం కార్యక్రమంలో 16 జంటలు పాల్గొని పూజా కార్యక్రమం జరిపినారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో 7వ రోజున సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ బాల వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బండ సైదులు మాట్లాడుతూ... గత ఆరు సంవత్సరాల నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకుంటున్నాము.శ్రీ బాల వినాయక యూత్ అసోసియేషన్ ద్వారా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేస్తూ మరియు వారి కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకోవడం జరుగుతుంది, శ్రీ వినాయకుడు ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.శ్రీ బాల వినాయక యూత్ అసోసియేషన్ కుటుంబ సభ్యులతో అన్నదాన ప్రసాదం ఘనంగా నిర్వహించినా ము. అన్నదాన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అని తెలిపినారు.

## 34వ వార్డులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**మీ వార్త సెప్టెంబర్ 21 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 34వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్డీఓ వేణుమాధవ్ మాట్లాడుతూ.. గణనాథుడి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. భక్తి భావంతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ తాహెర్ భాయ్, మాజీ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, అంజత్, అమర్, శ్రీకాంత్, సమీర్ తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**మీ వార్త సెప్టెంబర్ 21 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

సూర్యాపేట: జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా మార్కండేయ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు మిట్ట కోల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్, తలమల హుస్సేన్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు

**వనపర్తి :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ చేయాలని డిమాండ్. త్వరగా ఆమెకు మళ్ళీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పక్షాన తెలియజేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ మరియు కొమ్మువారి మస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారులు గంధం గట్టయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా కుట్రలు:

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్ :** శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారిబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో సైతం రిజర్వేషన్లు కల్పించాలి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు-రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బీసీలే పునాదిరాళ్లు అని, అలాంటి బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతున్నాయని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ఆరోపించారు. కాచిగూడలో జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమావేశానికి మధుసూదనాచారి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుసూద నాచారి మాట్లాడుతూ. ప్రపంచాన్ని శాసించేది రాజ్యాధికారం, డబ్బేనని, అవి ఉన్నవారే నేటి సమాజంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బీసీలు ఎదగకుండా కులాల వారీగా విభజించి అణగదొక్కుతున్నారని, అందుకు వ్యతిరేకంగా బీసీలంతా ఏకమై ఉద్యామించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.'బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమిలేయర్ను తక్షణమే తొలగించాలి.కేంద్రస్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్తో బీసీ సబ్ప్లాన్ ఏర్పాటుచేయాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ ఓబీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు దానకర్ణచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు, రవికుమార్ ముదిరాజ్, రామరాజ్, అల్లం యాదయ్య, చెన్నయ్య, జీ మల్లేశ్, సీ రామమూర్తి, శ్రీశైలం, శ్రీనివాస్గౌడ్, ప్రదీప్, నగేశ్రాజ్, గౌతం, నీలం వెంకటేశ్, సీ రాజేందర్, నిఖిల్ పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాలో దారుణం శవాన్ని పీక్కుతిన్న ఎలుకలు

**వరంగల్ :** వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అమానుషం.. ఫ్రీజర్ లేకపోవడంతోనే ఘోరం. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ తీరుకు అద్దం పడుతూ వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోగ్ర్భాంతికర ఘటన చోటుచేసుకుంది.మార్చురీలో భద్రపరిచిన మృతదేహాన్ని ఎలుకలు కొరికి తినడం తీవ్ర కలకలం రేపింది.వరంగల్ జిల్లాకు చెందిన గారె వీరయ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శవపంచనామా మరియు పోస్టుమార్టం నిమిత్తం శనివారం రాత్రి ఆయన మృతదేహాన్ని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆదివారం ఉదయం పోస్టుమార్టం కోసం కుటుంబ సభ్యులు వెళ్లగా, మృతదేహంపై కంటి భాగాలను ఎలుకలు పీక్కుతిన్న ఆనవాళు కనిపించాయి.మార్చురీ గదిలో మృతదేహాలను భద్రపరిచేందుకు కనీస వసతులు, ఫ్రీజర్ సౌకర్యం లేకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య లోపం, సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానికులు, ప్రజా సంఘాలు మండిపడ్డారు.తక్షణమే ఆసుపత్రిలో ఆధునిక వసతులు, ఫ్రీజర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ప్రాంగణంలో ఆందోళనకు దిగారు.

## హలో ముదిరాజ్ చలో సిరిసిల్ల ''26''న ముదిరాజ్ సింహ గర్జన మహాసభ



**రాజన్న సిరిసిల్ల :** ఇల్లంతకుంట మండల కేంద్రం లోని మండల ముదిరాజ్ సంఘం లో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సొసైటీ కమ్యూనిటీ సభ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఈ నెల 26వ తారీఖున హలో ముదిరాజ్- చలో సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ సభ ముఖ్య ఉద్దేశం ఆనాటి కాలం నుండి ముదిరాజులు వెనుకబాటు తనానికి మరియు హక్కుల సాధనకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్టు రాబోయే కాలాలలో ముదిరాజులను రాజకీయంగా ఉద్యోగపరంగా అవకాశాలను కల్పించడానికి రిజర్వేషన్లు (బీసీ - డి నుండి బీసీ - ఏ) లోకి మార్చాలని , ముదిరాజ్ మత్స్య కారులకు వయస్సు 50''స0!! నిండిన ప్రతి ముదిరాజ్ సభ్యునికి పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే కృషి చేయాలని ముదిరాజుల బాణీని వినిపించడానికి ఈనెల ళి 26న సిరిసిల్ల ముదిరాజ్ సింహ గర్జనరి సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలిపారు ఈసమావేశంలో ముదిరాజ్ ఇల్లంతకుంట ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు కూనబోయిన బాలరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షులు రఘు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం -1 అధ్యక్షులు కూనబోయిన దేవయ్య ముదిరాజ్, సొసైటీ ట్రెజరర్ రెగుల కార్తీక్ ముదిరాజ్, ఎంద్ర భుచ్చయ్య, ముదిరాజ్ సభ్యులు కూనబోయిన కనుకయ్య ముదిరాజ్, కునబోయిన రాజు, కూనబోయిన సుధాకర్, కునబోయిన కనుకయ్య, కూనబోయిన బాలరాజు, రేగుల అనీల్, కునబోయిన బాలరాజు, కునబోయిన కార్తీక్, కునబోయిన పరశురాం, కునబోయిన రాజు, ఎంద్ర రవి, ఎంద్ర నరేష్, కునబోయిన రాజు, కూనబోయిన శేఖర్, కునబోయిన కనుకరాజు , గంగు రాజు ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు

## సంజీవ్ గాంధీ నగర్లో పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద వితరణ

**26 ఏళ్లుగా అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు**

**కుత్బుల్లాపూర్ :** స్థానికనియోజకవర్గంలోని సంజీవ్ గాంధీ నగర్లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, అసోసియేషన్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. గత 26 సంవత్సరాలుగా శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

# ఖైరతాబాద్ గణనాథుని సన్నిధిలో పలుస శ్రీకర్ గౌడ్

- రైతుల పాడిపంటలు పండాలి.. ప్రజలు సుభిక్షంగా ఉండాలి
- గణనాథుని చెంత 23వ వార్డు కౌన్సిలర్ ప్రార్థనలు
- వనపర్తికి వరుణుడి కరుణ, గణనాథుని ఆశీస్సులే
- ప్రజల కష్టాలు తీరాలి, రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలి
- భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు
- సంప్రదాయాలను మరువొద్దు...గణనాథుని భక్తితో కొలుద్దాం
- 23వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ ( చింటూ )

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 21 మీ వార్త**







వనపర్తి, న్యూస్ : హైదరాబాద్లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతిని వనపర్తి 23వ వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ (చింటూ) మిత్రబృందంతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అలాగే వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన వివిధ గణేశ్ మండపాలను కౌన్సిలర్ సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. వార్డు ప్రజలతో పాటు జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఎలాంటి కష్టనష్టాలు లేకుండా ప్రశాంతమైన జీవనం సాగించాలని కోరుకున్నారు.

**రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు...**

ప్రస్తుతం వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్న నేపథ్యంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు అవసరమైన సాగునీరు అందుబాటులో ఉండాలని శ్రీకర్ గౌడ్ ఆకాంక్షించారు. పాడిపంటలు కళకళలాడి రైతుల ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు.

ఖైరతాబాద్ గణనాథుని దర్శించుకున్న రోజునే వనపర్తి జిల్లాలో వర్షాలు కురవడం ఆనందంగా ఉందని, ఇది గణనాథుని చల్లని కృపగా తాను భావిస్తున్నట్లు శ్రీకర్ గౌడ్ పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజించి, సంప్రదాయాలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.

**సంప్రదాయాలను కాపాడుకోవాలి...**

మన సంస్కృతి, సంప్రదాయాల్లో పండుగలకు ప్రత్యేక స్థానం ఉందని, వినాయక చవితి ప్రజలను ఐక్యంగా నిలిపే పండుగగా నిలుస్తుందని శ్రీకర్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రజలందరిపై గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు...

## పానుగల్లో నూతనంగా సాగర్ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం

- స్థానికంగానే మెరుగైన వైద్య నిర్ధారణ పరీక్షలు...రక్త నమూనాల సేకరణ
- పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులో సేవలు

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 21 మీ వార్త**







పానుగల్ మండలం న్యూస్ : మండల కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య నిర్ధారణ పరీక్షలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో సాగర్ డయాగ్నొస్టిక్ సెంటర్ను నూతనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వివిధ రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య నిర్ధారణ పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సేవలు పొందేలా సెంటర్ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు కోట్ల రాఘవేందర్ సాగర్, జితేందర్ సాగర్ తెలిపారు. సెంటర్ ప్రారంభం సందర్భంగా పలువురు స్థానికులు, ప్రజలు సందర్శించి సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురి నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల కోసం పంపించారు. అవసరమైన వైద్య నిర్ధారణ పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడంతో పానుగల్తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు.నాణ్యమైన పరీక్షలు నిర్వహించడం, విశ్వసనీయమైన రిపోర్టులను అందించడం, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పానుగల్ మండల కేంద్రానికి సమీపంలోని గ్రామాల ప్రజలు కూడా స్థానికంగానే డయాగ్నొస్టిక్ సేవలను పొందే అవకాశం కల్పించామని, ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు...

## పాలమూరు ప్రాజెక్టులపై కేటీఆర్కు మాట్లాడే హక్కు లేదు

- పదేళ్లు అధికారంలో ఉండి పట్టించుకోలేదు... ఇప్పుడు 90 శాతం పూర్తయ్యాయంటారా?
- బహిరంగ చర్చకు రండి,పెబ్బేరుకు వచ్చి వాస్తవాలు మాట్లాడండి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 21 మీ వార్త**




హైదరాబాద్ న్యూస్ : పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు మాజీ మంత్రి కేటీఆర్కు లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో ప్రాజెక్టులపై దృష్టి సారించని కేటీఆర్.ఇప్పుడు ప్రాజెక్టులపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సీఎల్పీ మీడియా సెంటర్లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు...పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందని కేటీఆర్ చెబుతున్నారని, అయితే ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రభుత్వ వర్గాలు భిన్నమైన వివరాలను చెబుతున్నాయని మేఘారెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ప్రాజెక్టులో ఇంకా పలు కీలక పనులు, భూసేకరణ, ఆర్అండ్ఆర్, అనుమతులకు సంబంధించిన అంశాలు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులు, అనుమతులు పూర్తి చేయాల్సిన అవసరాన్ని అధికారికంగా ప్రస్తావిస్తోంది.

**బహిరంగ చర్చకు రావాలి...**

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలని మేఘారెడ్డి సవాల్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణం, ఖర్చులు, పనుల పురోగతి, భూసేకరణ, పునరావాసం తదితర అంశాలపై ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు నిర్మాణంలో సరైన ప్రణాళిక లేకుండా పనులు చేపట్టారని, వివిధ దశల్లో టెండర్లు పిలిచి పనులు కొనసాగించారని మేఘారెడ్డి ఆరోపించారు. అయితే ఈ అంశాలపై సంబంధిత ప్రభుత్వ రికార్డులు, ప్రాజెక్టు పురోగతి నివేదికల ఆధారంగా వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

**భూసేకరణ, ఆర్అండ్ఆర్పై దృష్టి...**

ప్రాజెక్టు పరిధిలో భూసేకరణ, పునరావాసం, పునరావాస పరిహారం వంటి అంశాలు పెండింగ్లో ఉన్నాయని మేఘారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుల విషయంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం గతంలోనూ ప్రకటించింది.

**మోటార్ల ప్రారంభంపై విమర్శలు...**

గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల సమయంలో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు మోటార్ల ప్రారంభోత్సవం పేరుతో హడావుడి చేశారని మేఘారెడ్డి విమర్శించారు. భారీ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు నీళ్లు అందిస్తున్నట్లు ప్రచారం చేశారని, అనంతరం మోటార్ల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తాయని ఆరోపించారు.

**పెబ్బేరుకు వచ్చి సమాధానం చెప్పాలి...**

పెబ్బేరుకు వచ్చిన కేటీఆర్ పాలమూరు ప్రాజెక్టులపైనే కాకుండా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలపై కూడా మాట్లాడాలని మేఘారెడ్డి అన్నారు. మానవపాడు తహసీల్దార్ కార్యాలయ ఘటన, పెబ్బేరు సంత స్థలాల అంశం, కృష్ణా నది ఇసుక తరలింపు వంటి ఆరోపణలపై కూడా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ను చదివినట్లు మాట్లాడటం కాకుండా, వాస్తవ అంశాలపై కేటీఆర్ చర్చకు రావాలని మేఘారెడ్డి అన్నారు.

**ప్రజలకు వాస్తవాలు తెలియాలి...**

పాలమూరు ప్రాజెక్టులపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కాకుండా ప్రాజెక్టు పనుల వాస్తవ పురోగతి, ఇప్పటివరకు జరిగిన ఖర్చు, మిగిలిన పనులు, భూసేకరణ, పునరావాసం, అనుమతులు, నీటి వినియోగంపై స్పష్టమైన వివరాలు ప్రజలకు అందించాలని మేఘారెడ్డి కోరారు.పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు...

## దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 564 పాయింట్లు లాభం.. నిఫ్టీ 67 పాయింట్లు



భారత స్టాక్ మార్కెట్ సోమవారం లాభాల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 564 పాయింట్లు లాభపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 67 పాయింట్లు లాభపడింది. ట్రేడింగ్లో సెన్సెక్స్ ఉదయం 74,535.18 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. గరిష్టంగా 74,987.40 పాయింట్లకు చేరుకోగా.. కనిష్టంగా 74,454.18 పాయింట్లకు చేరింది. రోజులో సగటున 533.22 పాయింట్లు దూసుకెళ్లింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి గరిష్టంగా 564.03 పాయింట్ల (0.76%) లాభంతో 74,858.99 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 67.90 పాయింట్లు (0.29%) లాభంతో 23,414.30 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ మిడ్క్యాప్ ఇండెక్స్ 0.27 శాతం పడిపోయింది. నిఫ్టీ స్మాల్క్యాప్ ఇండెక్స్ 0.04 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఐటీ, నిఫ్టీ మెటల్, నిఫ్టీ పీఎస్యూ బ్యాంక్ షేర్లు కూడా నష్టాల్లోనే ముగిశాయి. బీఎస్ఈ 30 షేర్ ఇండెక్స్లో అల్ట్రాటెక్ సిమెంట్ అత్యధికంగా 4.11 శాతం లాభపడింది. ఆ తర్వాత హెచ్సీఎల్ టెక్ 3.42 శాతం, ఎటర్నల్ 2.59 శాతం, టైటాన్ 2.49 శాతం, ఐటీసీ 1.93 శాతం లాభపడ్డాయి. సన్ ఫార్మా, ఏసియన్ పెయింట్స్, హెచ్డీఎఫ్సీ కూడా లాభాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గడం మార్కెట్ను లాభాలబాటపట్టేలా చేసింది. డాలర్తో రూపాయి మారకం విలువ 0.11 శాతం తగ్గి, 95.81 వద్ద కొనసాగుతోంది. చమురు ధరలు 7 శాతం తగ్గాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర 91.50 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# వాలిబాల్, ఖో-ఖో క్రీడల నిర్వహణకు ఆర్థిక సహాయం - సింగిరెడ్డి పద్మారెడ్డి

- బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాలలో వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్
- 20,000/-రూపాయలను ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ కు అందించిన సింగిరెడ్డి
- అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని విజ్ఞప్తి

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబర్ 21 (మన మీ వార్త)**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో ఎస్.జి. ఎఫ్ ఘట్కేసర్ జోన్ ఆధ్వర్యంలో అండర్--14, అండర్--17 బాలబాలికల వాలిబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ ను సెప్టెంబర్ 22, 23 తేదీలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వహణ, క్రీడాకారులకు మేమేంటోల నిమిత్తం మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి 20,000/- రూపాయల విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అశోక్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా



సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు దొరికినట్లు సరైన అవకాశాలు లేక చాలామంది క్రీడాకారులు మరుగున పడిపోతున్నారని, అలాంటి వారి కోసం వాలీబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆకాంక్షించారు. అందరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని విద్యార్థులందరూ సెలక్షన్స్ లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బావి భారత క్రీడాకారులను తయారు చేయడం కోసం క్రీడల నిర్వహణ, జ్ఞాపకాల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు క్రీడల నిర్వహణకు విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్, సీనియర్ ఉపాధ్యాయులు పి. వెంకటేశ్వర్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రాజిరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణన కచ్చితంగా చేపట్టాలి: ఎంపీ వద్దిరాజు డిమాండ్

కులగణన,బీసీల న్యాయమైన హక్కుల కోసం బీఆర్ఎస్ పార్లమెంటులో పోరాడుతుంది: ఎంపీ వద్దిరాజుదేశ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలు,బహుజనులు అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.జనగణన సందర్భంగా కులగణన కూడా చేపడతామని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం ఎటువంటి పురోగతికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు.జనాభా లెక్కలతో పాటుగా కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫోరంల ఆధ్వర్యాన సోమవారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ వద్ద వందలాది మంది ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,బీసీలు,బహుజనుల పట్ల అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అవలంభిస్తున్న వైఖరిని నిశితంగా విమర్శించారు.దేశంలో బీసీలు 60 శాతానికి పైగా ఉన్నారని,ఎస్సీ, ఎస్టీ,ఆదివాసీలు, మైనారిటీలతో కలిపితే బహుజనులు 85-90 శాతంగా ఉన్నారని చెప్పారు.అయితే, జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న బహుజనుల ఓట్లపై ఉన్న శ్రద్ధ రాజ్యాధికారంలో వాళ్లకు సముచిత స్థానం కల్పించడంలో చూపడం లేదని కాంగ్రెస్, బీజేపీలపై ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ప్రధాని నరేంద్రమోడీ బీసీ అయి ఉండి కూడా బీసీల న్యాయమైన హక్కులను పరిరక్షించడంలో,పరిష్కరించడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏళ్లు దాటిన కూడా బీసీల సంక్షేమం,సముద్ధరణకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం తీవ్ర బాధాకరం అని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా,ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న,ఏటా బడ్జెట్లో 20వేల కోట్ల చొప్పున కేటాయిస్తామంటూ ఇచ్చిన హామీలను పాలకులు విస్మరించడం విచారకరమన్నారు.చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుతిరిగే రాహుల్ గాంధీ బీసీ రిజర్వేషన్ల పెంపుదల గురించి కనీసం ఆలోచించడం లేదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్లు పెంచాలంటూ పార్లమెంటులో తాను ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ నాయకత్వాన ఉన్న ఇండియా కూటమి మద్దతివ్వలేదని, అధికారంలో ఉన్న బీజేపీ పట్టించుకోవడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. కులగణన చేపడితే బీసీలు, బహుజనుల జనాభా లెక్కలు,80 ఏళ్లుగా వారికి జరుగుతున్న అన్యాయాలు,వాస్తవాలు బయటపడతాయని పాలకులు భయపడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణన చేపట్టేందుకు గాను ప్రత్యేక క్యూఆర్ కోడ్,కాలమ్ పొందుపర్చాలని,బీసీలకు కేంద్రంలో ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ పార్టీ బీఆర్ఎస్ పార్లమెంట్ లోపల,బయట తన పోరాటాన్ని కొనసాగిస్తుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, పొలిటికల్ ఫోరం చైర్మన్ బాలరాజ్ గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాదయ్య గౌడ్ తదితర ప్రముఖులతో పాటు వందలాది బీసీలు పాల్గొన్నారు.




# వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుకు ఫుల్ క్రేజీ

**వరంగల్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో ఏ పోస్టుకు లేనంత క్రేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులకు ఉంటుంది. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి.. ఒక లక్కీ పోస్ట్‌గా భావిస్తుంటారు నేతలు. ఎందుకంటే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు పనిచేసిన లీడర్లు ఉన్నత స్థానాలకు ఎదుగుతారనే సెంటిమెంట్ ఉంది. ప్రస్తుతం మంచి పొజిషన్‌లో ఉన్న నేతలంతా కూడా తెలంగాణ ఏర్పడిన తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసినవారే. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్ ఇలా అందరూ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పనిచేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదట వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి తర్వాత పీసీసీ చీఫ్‌గా రికార్డ్ స్థాయిలో ఏడేళ్లు పని చేశారు. తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన భట్టి విక్రమార్క సీఎల్పీ లీడర్ అయ్యారు. ఇప్పుడు డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఇక రేవంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి చేపట్టి తర్వాత.. పీసీసీ చీఫ్.. ఆ తర్వాత సీఎం అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ తర్వాత పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలో ఆయనకు కూడా ప్రమోషన్ దక్కబోతుందని ప్రచారం నడుస్తోంది. ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పనిచేసిన వారికి తర్వాత లక్కీ ఛాన్స్



ఉంటుందనే బలమైన నమ్మకం ఉండటంతో..ఆశావహుల జాబితా పెరిగిపోతోంది.ప్రపంచ పటాలు పరిశీలించండి ముఖ్య నేతలు కూడా తమ వారికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారట. అయితే, ఈ పోస్టుల నియామకం కోసం పెద్ద కసరత్తే జరుగుతోందట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పోటీ పడుతున్న పలువురు పేర్లపై అభ్యంతరాలు వ్యక్తం చేశారట. దీంతో దాదాపు రెండేళ్లుగా ఈ పదవుల నియామకం పెండింగ్‌లో పడుతూ వచ్చింది. అనేక రకాల చర్చల తర్వాత.. వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికి పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే టాక్ బలంగా వినిపిస్తుంది.ప్రస్తుతం ఇంచార్జ్‌గా ఉన్న మీనాక్షి నటరాజన్ లండన్ వెళ్తున్నారు. ఇప్పటికే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులపై ఆమె హైకమాండ్‌కు రిపోర్ట్ ఇచ్చేశారట. అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అధిష్టానం భావిస్తోందట. రెడ్డి సామాజిక వర్గం నుంచి సీఎం రేవంత్ తన స్నేహితుడు రోహిణ్ రెడ్డి కోసం పట్టు బట్టడంతో.. ఇంచార్జ్ మీనాక్షి కూడా ఓకే చెప్పారట. మైనారిటీ వర్గం నుంచి సీఎం రేవంత్.. తన సన్నిహితుడు ఫహీం ఖురేషి పేరు ప్రతిపాదిస్తే ఇంచార్జ్ మీనాక్షి బ్రేక్ వేశారట. ఈ విషయంలో సీఎం కూడా వెనక్కి తగ్గారట. మైనారిటీ వర్గం నుంచి ఓబేదుల్లా కొత్వాల్ పేరు ఖరారైందట. ఎస్టీ వర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్.. ఎస్సీ వర్గం నుంచి సంపత్ కుమార్ పేర్లను ఫిక్స్ చేశారని అంటున్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రచార కమిటీ, మిగిలిన జనరల్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్ పోస్టులను కూడా భర్తీ చేయబోతున్నారట. నామినేటెడ్ పోస్టులకు కూడా హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చర్చించుకుంటున్నారు. ఈ నియామకాలన్నింటినీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని భావిస్తున్నారట పార్టీ పెద్దలు. ఈ సారైనా వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు గ్రహణం వీడుతుందో.? మళ్లీ ఏదైనా బ్రేకులు పడుతాయో.? చూడాలి మరి.

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యులు

**వనపర్తి :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్‌గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ చేయాలని డిమాండ్. త్వరగా ఆమెకు మళ్ళీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పక్షాన తెలియజేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ మరియు కొమ్మవారి మస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారులు గంధం గట్టయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ మృతిపై ఎన్ హెచ్ఆర్సీలో పిటిషన్..

**ఈశ్వరమ్మ ఫోన్‌పై విచారణకు డిమాండ్..**

**మృతుడు రాజేష్ మృతి పై సమగ్రమైన విచారణ జరిపించాలి ..**

**ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ...**

**రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్**

**ఎల్బీనగర్...:** ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రాజేష్ మృతిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్సీ)లో పిటిషన్ దాఖలు చేసినట్లు మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంపల్లి శివకుమార్ తెలిపారు. రాజేష్ మృతిపై స్వయంచాలకంగా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని పిటిషన్‌లో కోరినట్లు వెల్లడించారు.రాజేష్ మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వనస్థలిపురం ఏసీపీ, సంబంధిత సీఐలను కలిసి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు శివకుమార్ తెలిపారు.ఇదిలా ఉండగా.. యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్ వ్యవహారంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజేష్ తల్లికి ఈశ్వరమ్మ యాదవ్ ఎందుకు ఫోన్ చేశారు? ఫిర్యాదు చేయాలని ఎందుకు సూచించారు? రాజేష్ కుటుంబంతో ఆమెకు ఉన్న సంబంధం ఏమిటి? అనే అంశాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ నాయకురాలిగా ప్రజలకు సలహా ఇవ్వడం సాధారణమే అయినప్పటికీ.. ప్రత్యేకంగా రాజేష్ తల్లికి ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించడంపై విచారణ జరగాలని శివకుమార్ కోరారు. ఈ ఫోన్ సంభాషణకు సంబంధించిన నేపథ్యం, కారణాలను దర్యాప్తులో తేల్చాలని అన్నారు.స్థానికంగా పలువురు రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ.. ఈశ్వరమ్మ యాదవ్ ప్రత్యేకంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించడం పలు ప్రశ్నలకు దారితీస్తోందని శివకుమార్ అన్నారు. రాజేష్ మృతికి సంబంధించిన అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## వీరభద్ర స్వామి సన్నిధికి భక్తిశ్రద్ధలతో పాదయాత్ర

**నూకల అభినవ్ రెడ్డి మొక్కు పాదయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్**

పురుషోత్తమాయగూడెం నుంచి కురవి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం వరకు నూకల నరేష్ రెడ్డి తనయుడు నూకల అభినవ్ రెడ్డి చేపట్టిన మొక్కు పాదయాత్ర భక్తిశ్రద్ధలతో కొనసాగింది. సోమవారం నిర్వహించిన ఈ పాదయాత్రలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ పాల్గొని అభినవ్ రెడ్డితో కలిసి పాదయాత్ర చేశారు.పెద్ద సంఖ్యలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనడంతో పాదయాత్ర సందడిగా సాగింది. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, నూకల అభినవ్ రెడ్డి శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నూకల అభినవ్ రెడ్డిని, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు ఘనంగా సన్మానించి శాలువాలతో అభినందించారు.కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్రకుమార్, కురవి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకటరెడ్డి, కురవి మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, మండల ఉపాధ్యక్షులు అవిరే మోహన్ రావు, వాగ్య నాయక్, తుకారం నాయక్, దొంగల జనార్దన్ రెడ్డి, చుంచు శేఖర్‌తో పాటు సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే దంపతులు ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం**

**రాజన్న సిరిసిల్ల :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టిన ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా ఆశీర్వదించాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు.గత ఏడు రోజులుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శోభాయాత్రను ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు, ఆటపాటలతో గణనాథునికి వీడ్కోలు పలికారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంలో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ లు, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జలదృశ్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఘన నివాళులు

**హైదరాబాద్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ జలదృశ్యంలో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, తెలంగాణ హ్యాండ్లూమ్/లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడెం వెంకటరమణ, తుడా చైర్మన్ గుండు సుధారాణి, వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని సైతం త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బీసీలు, చేనేత కార్మికులు, పద్మశాలీల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గాంధీభవన్లో కూడా తెలంగాణ ఖఅఅ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి కాంగ్రెస్ శ్రేణులు బాపు కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులు అర్పించారుకొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సామాజిక న్యాయం, సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, పద్మశాలి సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులర్పించారు.

## ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్ :** సోమవారం నాడు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఉద్రిక్తత నెలకొంది. గణేష్ నిమజ్జనంపై ఆంక్షలకు నిరసనగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆందోళనకు దిగింది. ట్యాంక్ బండ్పై గణేష్ నిమజ్జనాన్ని నిషేధించడంపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేసారు.. ట్యాంక్ బండ్ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను సమితి ప్రతినిధులు తొలగించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు భారీగా పోలీసులు మోహరించారు. ఆందోళన నేపథ్యంలో ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# రాజకీయ జోక్యం, పైరవీలకు తావులేదు

-మొదటిపేజీ తరువాయి


పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. ఎల్3 కేటగిరీ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్షేత్ర స్థాయి సర్వేలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల విచారణలో అనర్హులుగా తేలిన వారిని అధికారులు ఎల్3 కేటగిరిలో పెట్టారు. కానీ ఒకవేళ వారు ఎల్3లో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభిస్తే ప్రత్యేక అనుమతి ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. బేస్‌మెంట్ పూర్తయి ఎల్3లో ఉంటే ఆ ఇళ్లకు ఈ పథకం కింద నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇళ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని అనర్హులకు రద్దు చేస్తామని ఆయన చెప్పారు. ఎల్3 కేటగిరీలో అనర్హులకు రద్దు చేసి అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

క్యూర్(హైదరాబాద్) పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పేదలు అయితే చాలని, ఏ పార్టీ వారు అని చూడకుండా ఇల్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఎకరా రూ.260 కోట్లు పలికే రాయదుర్గం ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్?ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో, చాలా ఖరీదైన ప్రాంతాల్లో టవర్స్ నిర్మించి ఇళ్లు ఇస్తున్నామన్న ఆయన బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదని విమర్శించారు.

**రాజకీయ జోక్యం, పైరవీలకు తావులేదు**

ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందని అన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా క్యూర్ ప్రాంతంలో లాటరీ ఎంపికలను బహిరంగంగా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు.

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్ధిదారులు తమ ఇల్లు ఎలా కడుతున్నారో చూసుకోవచ్చని, వారానికి ఒకసారి వచ్చి




నిర్మాణ పనులను పరిశీలించాలని కోరారు. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

"ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో నాకూ ఒక సొంత ఇల్లు ఉంది అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి"

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం**

ఎకరా రూ.260 కోట్లు పలికే రాయదుర్గం ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్?ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వమని, అందుకే ఎకరా రూ.260 కోట్ల విలువైన కూడా స్థలం కేటాయించినట్లు చెప్పారు. ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. క్యూర్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఫ్లాట్స్ నిర్మించి తీరుతామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండు, ముదు, నాల్గవ విడత కింద ఇళ్లు మంజురు చేస్తామని స్పష్టం చేశారు.

"ఆ భగవంతుడి దయతో మీ కోరికల ఫలితంగా వచ్చే బోనాల పండగ నాటికి మీచేత ఇక్కడి నుంచే బోనాలు ఎత్తించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వ పక్షాన మేం చేపడతాం. ఇందిరమ్మ టవర్స్? కట్టేటప్పుడు వారానికి ఒక్కసారి మీరు వచ్చి చెక్? చేసుకోవచ్చు. ఏవైనా సమస్యలు ఉంటే ఇక్కడి అధికారులకు ఫిర్యాదు చేసే సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నాం" –పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి

**బీఆర్ఎస్‌కు మళ్లీ 2023 ఫలితాలే**

అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలు పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాటు పేదలను అంట రానివారుగా చూశారని ధ్వజమెత్తారు. ఈ ప్రజాప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇస్తుంటే వారు ఓర్వలేకపోతున్నారని ఘాటుగా స్పందించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం ప్రారంభవుతుందని తెలిపారు. హైదరాబాద్ రాయదుర్గంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాయదుర్గం మల్కం చెరువు వెనుక 2.85 ఎకరాల స్థలంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ శంకుస్థాపనలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్ ఇతరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆఖరి అస్త్రం

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ టార్గెట్ అని.. అందుకోసం ఏ అవకాశాన్ని ఆయన వదులుకోవడం లేదంటున్నారు.ఆ మాట కొస్తే కొత్త కొత్త పొలిటికల్ వెపన్స్‌ను బయటికి తీస్తూ కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఇప్పుడు ఆయన ఫాంహౌస్ ల్యాండ్స్‌లో దళితుల భూమి ఉందంటూ ఏకంగా విచారణకు ఆదేశించారు. ఆల్రెడీ ఎంక్వైరీ జరుగుతోంది. రెవెన్యూ అధికారులు ఫీల్డ్ విజిట్ కూడా చేశారు. అదంతా అడ్మినిస్ట్రేషన్ ప్రాసెస్ కాగా .. కాంగ్రెస్ ఎంపీలు కేసీఆర్ ఫాంహౌస్ పరిశీలనకు వెళ్లడం మరో రాజకీయ ఎత్తుగడ అన్న టాక్ నడుస్తోంది. ఎంపీలు వెళ్లి అక్కడ చేసేదేం లేదని..జస్ట్ మీడియాలో హైప్ కోసం..కేసీఆర్ ఆస్తులు సంపాదించారని ఎక్స్‌పోజ్ చేసే ఎజెండాలో భాగంగానే ఫాంహౌస్ పర్యటన పెట్టుకున్నారని అంటున్నారు.ప్రతీసారి వన్స్ మోర్ అంటూ కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ చేస్తూ వస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పదేళ్ల పాలనలో తెలంగాణకు బీఆర్ఎస్ ఏం చేసిందో..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో ఏం జరిగిందో..అసెంబ్లీలో ప్రజల ముందే చర్చిద్దామంటూ ఆ మధ్య సవాల్ చేశారు రేవంత్. చర్చలో తాను ఓడిపోతే ప్రజలకు క్షమాపణ చెబుతానని..కేసీఆర్ ఓడిపోతే ఫాంహౌస్‌కే పరిమితం అవుతారా అని ఛాలెంజ్ చేసిన సందర్భాలున్నాయి. కేసీఆర్ సభకు వస్తే ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత కూడా తనదంటూ చెప్పుకొచ్చారు. ఇదంతా ఓ ఎత్తు అయితే..ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఇంకోవైపు విద్యుత్ కొనుగోళ్లపై విచారణ.. మరోవైపు కాళేశ్వరం దర్యాప్తు..ఇలా రకరకాల ఇష్యూస్‌తో కేసీఆర్ మౌనాన్ని బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు సీఎం. అయినా నో కామెంట్ అంటూ సైలెంట్‌గా ఉంటూ వచ్చారు కేసీఆర్. ఫాంహౌస్‌లో నేతలతో భేటీ అయినా..పబ్లిక్ మీటింగ్‌లకు అటెండ్ అయినా..ఎక్కడా రేవంత్ పేరు తీయకుండానే ఈ ప్రభుత్వ పనితీరు బాలేదని..ప్రజలు సంతోషంగా లేరని చెప్పుకొంటూ వస్తున్నారు కేసీఆర్. దీంతో ఇన్నాళ్లు రేవంత్ వేసిన ఎత్తులేవి వర్కౌట్ కాలేదు. ప్రభుత్వం, సీఎం రేవంత్ చేసిన ఏ ఆరోపణపై కేసీఆర్ బయటికి వచ్చి రియాక్ట్ కాలేదు. ఈ నేపథ్యంలోనే రేవంత్ ఫైనల్ పంచ్ ఇచ్చేందుకు ఫాంహౌస్ ల్యాండ్స్ చుట్టూ ఎంక్వైరీ అంటూ రచ్చకు తెరలేపారని అంటున్నారు.అధికార పార్టీ నుంచి ఎన్ని విమర్శలు



వచ్చినా..రేవంత్‌రెడ్డి ఎన్నిసార్లు కేసీఆర్ను ఉద్దేశించి పర్సనల్ అటాక్ చేసినా..దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేసినా..గులాబీ బాస్ రియాక్ట్ అయిన దాఖలాలు లేవు. సీఎం రేవంత్ రెడ్డి పేరును కూడా ప్రస్తావించకుండా కేసీఆర్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారన్న ఒపీనియన్స్ ఉన్నాయి. సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతలు అలిగేషన్స్‌కు సమాధానం చెప్పే బాధ్యతను కేటీఆర్, హరీశ్‌రావులే తీసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి స్థాయికి తామే సరిపోతామ్..కేసీఆర్ స్పందించాల్సిన అవసరం లేదని వాళ్లిద్దరే రివర్స్ అటాక్‌కు దిగుతున్నారు.కానీ రేవంత్ టార్గెట్ ఒక్కటే. కేసీఆర్ నోరు తెరిపించాలి. తన పేరు ప్రస్తావించి మాట్లాడే పరిస్థితి తీసుకురావాలి. అన్నింటికి మించి రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగానే తెలంగాణ పొలిటికల్ సినారియోలో డైలాగ్ వార్ కొనసాగాలనేది రేవంత్ మాస్టర్ ప్లాన్ అంటున్నారు. అందుకే సందర్భం దొరికిన ప్రతీసారి కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్నారని అంటున్నారు. సరిగ్గా ఎన్నికలకు ఏడాది ముందు కేసీఆర్ రంగంలోకి దిగాలని..అదే తమ ఎన్నికల అస్త్రమని బీఆర్ఎస్ భావిస్తోంది. అదే జరిగితే ఎన్నికల్లో కేసీఆర్‌కు సానుభూతి వచ్చే అవకాశం ఉంటుందని.. ఆలోపే కేసీఆర్ నోరు తెరిపించాలని రేవంత్ ప్లాన్ అని అంటున్నారు. దీంతో ఈ ఇద్దరి పోరాటం.. రసవత్తరంగా మారుతోంది.మరి ఈ సారి రేవంత్ వేసిన ల్యాండ్ ఎంక్వైరీపై కేసీఆర్ స్పందిస్తారా.? రేవంత్ ఫైనల్ పంచ్‌కు కేసీఆర్ మౌనం వీడుతారా.? ఇప్పటివరకు అనుసరిస్తున్న వ్యూహాన్నే కొనసాగిస్తారా.? ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది. ఒకవేళ కేసీఆర్ స్పందిస్తే..కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య రాజకీయ సమరం కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది. స్పందించకపోతే..బ్లేమ్ గేమ్ వెపన్‌గా మలుచు కునేందుకు హస్తం పార్టీ రెడీ అవుతోంది. రేవంత్ లేవనెత్తిన ఈ ల్యాండ్ లడాయి ఎటు టర్న్ తీసుకుంటుందో చూడాలి మరి.

## సుప్రీం కోర్టుకు దానం నాగేందర్ భయం వెనుక కథేంటీ

**హైదరాబాద్ :** పార్టీ ఫిరాయింపు ఆరోపణలతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తీర్పు వచ్చిన వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని.. తాను ఫైటర్ నని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని అన్నారు. అంతలోనే ఏం జరిగిందో కానీ, మరుసటి రోజే తనకు న్యాయం చేయాలంటూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. డైరీ నంబరు 58219/2026తో పిటిషన్ దాఖలు చేసిన ఆయన, ఇందులో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని ప్రతివాదిగా చేర్చారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పేరా 2(1)(ఎ), ఆర్టికల్ 191(2) కింద తనను అనర్హుడిగా ప్రకటించడం చట్టవిరుద్ధమని దానం నాగేందర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఎమ్మెల్యేల అనర్హత అంశంలో అసెంబ్లీ స్పీకర్ తీసుకునే నిర్ణయాలను కోర్టులు సమీక్షించడానికి వీలులేదని దానం నాగేందర్ ప్రధాన వాదన. ఒకవేళ సభ లోపల సభ్యుడి (ఎమ్మెల్యే) వ్యవహార శైలి ఆధారంగానే స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీ వెలుపల సభ్యుడి ప్రవర్తన లేదా ఇతర పార్టీ తరఫున పోటీ చేశారనే ఫిర్యాదులు స్పీకర్ పరిధిలోకి రావన్నారు. ఈ విషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయమని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఆర్టికల్ 226 కింద హైకోర్టు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవడం సరికాదని తన పిటిషన్‌లో ప్రస్తావించారు.తాను బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని, అలాగే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. కేవలం మెడలో మూడరంగుల కండువా వేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌లో చేరినట్లు భావించకూడదన్నారు. కాగా, ఈ పిటిషన్‌పై తమ వాదనలు విన్నాకే తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిలు సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేశారు. తన పిటిషన్‌ను సాధ్యమైనంత త్వరగా మెన్షన్ చేసి అత్యవసర విచారణ కోరాలని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు కోరారు. హైకోర్టు తీర్పుపై తొలుత ఉపఎన్నికకే తాను సిద్ధమని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానన్న దానం నాగేందర్, అంతలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇటీవల ఇళ్ల లబ్దిదారుల లక్కీ డ్రా ఎమ్మెల్యే లేకుండానే చేయడం, తమకు సరిగ్గా విలువ ఇవ్వడం లేదని.. అదే సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు అయితే అధికారులు ఉ×చ్చ పోసుకుంటున్నారని అసెంబ్లీలో వ్యాఖ్యానించడం తెలిసిందే.

## తక్షణమే నిధులు విడుదల చేయండి

-మొదటిపేజీ తరువాయి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం–పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు.

ఈ పరిస్థితిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరపడంతోపాటు అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే. ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి. అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతులకు సంబంధించిన అవసరాల కోసం 2026లో రూ.6 వేల కోట్లు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నట్లు తెలిపారు.

**రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి**

భూములు కోల్పోతున్న రైతుల పట్ల అధికారులు న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. అవార్డులు జారీ చేసి, చెల్లింపులకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తరువాతే టోకెన్లు సమర్పించాలని స్పష్టం చేశారు."రైతుల భూములను తీసుకునే విషయంలో ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరుకోవడం లేదు. చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత ప్రక్రియకు లోబడి సాధ్యమైనంత వరకు మార్కెట్ ధరలకు దగ్గరగా పరిహారం అందించాలి" అని మంత్రి పేర్కొన్నారు.

అవార్డు ప్రకటించిన తరువాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జిల్లాలవారీగా సమస్యలపై సమీక్ష**

నల్గొండ, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో భూసేకరణకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి జిల్లాలవారీగా సమీక్షించారు.నల్గొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయిన తరువాత దాని ప్రయోజనాలు రైతులకు అందాలంటే పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

"ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయినా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తికాకపోతే పెట్టిన పెట్టుబడికి ఆశించిన ప్రయోజనం దక్కదు" అని మంత్రి హెచ్చరించారు.భూసేకరణ ప్రక్రియలో రెండు, మూడు వారాల సమయాన్ని సాధారణ పరిపాలనా జాప్యంగా భావించవద్దని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దశకు నిర్దిష్ట గడువు పెట్టుకొని సాధ్యమైనంత తక్కువ సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, పంపిణీ కాలువలు, అనుసంధాన పనులు, కొద్దిపాటి భూసేకరణ పెండింగ్‌లో ఉండటంతోనే వాటి ఫలాలు రైతులకు అందడం లేదని మంత్రి తెలిపారు. అందువల్ల భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు.

## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?


ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల్సింది పోయి, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వందలాది మంది రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు ప్రయత్నించిన రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీగా పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను, రైతులను వెంటనే విడుదల చేసి, జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీఎస్‌కు ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

స్థాయి కమిటీకి సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను ఛైర్మన్‌గా నియామకం చేసింది. న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్?గాంధీ హనుమంతు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.



**న్యాయపరమైన వివాదాలు, కంప్యూటరైజేషన్ సమస్యలు**

నిషేధిత భూముల జాబితాలో ఇళ్లు, అపార్ట్‌మెంట్లను చేర్చడం హైదరాబాద్?తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివాదానికి దారితీసింది. ఈ ఆందోళనకు ప్రధాన కారణాలుగా న్యాయపరమైన వివాదాలు, కంప్యూటరైజేషన్ ప్రక్రియలో జరిగిన లోపాలను రెవెన్యూ అధికారులు గుర్తించారు. ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చడంపై సుమారు చాలా మేరకు దరఖాస్తులు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి.

**కంప్యూటరైజేషన్ ప్రక్రియలో పొరపాటు**

ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లకు సమీపంలో ఉన్న భూములకు బైనంబర్లు ఉన్నాయని అధికారులు చెబుతుండగా, ఆ ఆస్తులు ప్రైవేట్ అని పేర్కొంటూ యజమానులు పెద్ద ఎత్తున కోర్టులను ఆశ్రయించారు. గత డిసెంబర్‌లో జిల్లా కలెక్టర్లు నిషేధిత భూముల జాబితాను ప్రభుత్వానికి సమర్పించినప్పుడు, ఆస్తులను ూ, దీ, జ, ఞ , జు అనే వర్గాలుగా విభజించారు. అయితే కంప్యూటరైజేషన్ ప్రక్రియలో సంబంధిత సర్వే నంబర్ల ప్రస్తుత స్థితిని పర్యవేక్షించకుండా, సరిచూసుకోకుండానే రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్ నుంచి వివరాలను నేరుగా ఆన్?లైన్?లో అప్‌లోడ్ చేశారు. దీంతో అవి నిషేధిత జాబితాలోకి చేరాయి. వాటిని విక్రయించి రిజిస్ట్రేషన్? చేయాలనే దగ్గర 22ఏ సమస్య బయటపడింది. దీంతో చాలా మంది అయోమయంలో పడ్డారు. ఈ సమస్యపై స్పందించిన ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తామని వెల్లడిస్తూ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.




## కృతి శెట్టికి పుట్టినరోజు కానుక.. 'జనవరి 12 విడుదల'లో దీపుగా బేబమ్మ

కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా 'జనవరి 12 విడుదల' చిత్రబృందం ఆమెకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చింది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సంక్రాంతి వినోదాత్మక చిత్రంలో కృతి శెట్టిని 'దీపు'గా పరిచయం చేస్తూ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కృతి శెట్టి సంప్రదాయ హాఫ్ శారీలో కనిపించారు. ఊదా, గులాబీ రంగులతో కూడిన దుస్తుల్లో ఆమె ఎంతో అందంగా దర్శనమిచ్చారు. చారిత్రక కట్టడం బ్యాక్ గ్రౌండ్‌లో కనిపిస్తుండగా.. చిరునవ్వుతో కృతి శెట్టి ఇచ్చిన పోజ్ పోస్టర్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ ద్వారా ఆమె పోషిస్తున్న పాత్ర చాలా సంప్రదాయబద్ధంగా ఉంటుందని క్లారిటీ వచ్చింది. 'జనవరి 12 విడుదల' చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇటీవల వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లతో రూపొందించిన హాస్యభరితమైన వీడియో ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటింగ్, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.




## 'ఆదర్శ కుటుంబం' నుంచి 'నారాయణమ్మ' ఫస్ట్ సింగిల్ అప్‌డేట్!

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' సినిమా నుంచి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి పాటైన 'నారాయణమ్మ' సాంగ్‌ను సెప్టెంబర్ 22న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ పాటపై ప్రేక్షకుల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి, నివేతా థామస్, డింపుల్ హయతి తదితరులు నటిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్ ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలవుతోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.




## 'ది పారడైజ్'కు సెన్సార్ షాక్.. 21 కట్స్‌తో 'ఏ' సర్టిఫికెట్, ఫైనల్ రన్‌టైమ్ ఇదే

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన అత్యంత ఆసక్తికరమైన చిత్రం 'ది పారడైజ్'. 'దసరా' తర్వాత ఈ ఇద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రా అండ్ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న వేళ సెన్సార్ ప్రక్రియకు సంబంధించిన తాజా సమాచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాకుండా సినిమాలోని పలు సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మొత్తం 21 మార్పులు, కట్స్ సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని హింసాత్మక సన్నివేశాలు, తీవ్ర అభ్యంతరకరమైన పదజాలం, హీరో పాత్ర చేతిపై కనిపించే వివాదాస్పద టాటూపై సెన్సార్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. సెన్సార్ సూచనల మేరకు చిత్రబృందం కొన్ని హింసాత్మక సన్నివేశాలను కుదించడంతో పాటు, కొన్ని సంభాషణలను మ్యూట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే అవసరమైన హెచ్చరికలను కూడా సినిమాలో చేర్చినట్లు సమాచారం. ఈ మార్పుల అనంతరం 'ది పారడైజ్' తుది నిడివి 174 నిమిషాలుగా, అంటే 2 గంటల 54 నిమిషాలుగా ఖరారైంది. తొలుత ఈ సినిమా నిడివి 2 గంటల 49 నిమిషాలుగా ఉండేలా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రణాళిక రూపొందించారు. అయితే సెన్సార్ సూచించిన మార్పుల కారణంగా తుది నిడివిలో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక సెన్సార్ బోర్డు 21 కట్స్ సూచించినట్లు వస్తున్న వార్తలపై నాని అభిమానుల్లో చర్చ మొదలైంది. 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న చిత్రం కావడంతో 'ది పారడైజ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రా యాక్షన్, బలమైన కథాంశం, నాని పాత్ర ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయని చిత్రబృందం ఇప్పటికే చెప్పుకొచ్చింది. అణచివేతకు గురైన ఓ సమాజం తమ హక్కుల కోసం తిరుగుబాటు చేసే నేపథ్యంలో ఈ పీరియాడిక్ మాస్ డ్రామాను రూపొందించినట్లు సమాచారం. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. మరోవైపు ఎలాంటి అధికారిక ట్రైలర్ విడుదల చేయకుండానే టీజర్, పాటలతో సినిమాపై భారీ ఆసక్తిని పెంచడం 'ది పారడైజ్'కు ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కెరీర్‌లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# అనుమాన పక్షి రిలీజ్ ట్రైలర్.. కొత్త డేట్ ఇదే..!

రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ హీరో, హీరోయిన్లుగా వస్తోన్న కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ చిత్రానికి విమల్‌కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని చిలక ప్రొడక్షన్స్ పతాకంపై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 25న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓ ట్రైలర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. తాజాగా ఈ మూవీ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. మొదటి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ట్రైలర్‌లో కొత్త తేదీని రివీల్ చేశారు. కాగా.. ఈ మూవీలో ప్రిన్స్, రాశి, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, అజయ్ కీలక పాత్రల్లో నటించారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512